సంపుటం 12 సంచిక 269 రిజిస్టర్ నం. H 45 ప్రచురణము 1925

గోలకొండపత్రిక

22—10—1959 హైదరాబాదు గురువారం సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ 4 పేజీలు 7 నయాపైసలు

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం

హైదరాబాద్, అక్టో 21: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ సెనెటుకు అసెంబ్లీ నియోజకవర్గం నుండి నామినేషన్ల దాఖలు చేసే తేదీని వాయిదా వేయడంపై శ్రీ కె-ఎల్- నరసింహారావు కమ్యూనిస్టు ఎం-ఎల్-ఎ- చేసుకొన్న అపీల్‌ను విచారించి ఈ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ రాష్ట్రగవర్నర్ అగు భీమసేన సచార్ ఈ నియోజకవర్గం నుండి ఎన్నికల శాసనరీత్యా తిరిగి జరిపించవలసినదిగా ఆదేశించారు-

యూనివర్సిటీ 53వ న్యాయసూత్రాన్ని అనుసరించి ఈ నియోజకవర్గంనుండి సభ్యుల ఎన్నికకై ఏర్పాట్లు చేయవలసినదిగా రిజిస్ట్రార్ స్పీకర్‌ను కోరిన ఆతని ఎన్నికల జరిపించి వాని ఫలితాల రిజిస్ట్రార్‌కు తెలుపగలరు-

కల్లు, సారాధర తగ్గింపుకై హర్తాళ్

హైదరాబాదు, అక్టోబరు 21

కల్లుసారా ధరల తగ్గింపును కోరుతూ ఈనెలమొదట తేదీనుండి నిజామాబాదు జిల్లా యల్మాల గ్రామప్రజలు ఈరెంటిని బాయికాట్ చేశారు.

ఈనెల ఒకటవ తేదీనుండి ఎస్సైజు కాంట్రాక్టర్ డి- రంగారెడ్డి కల్లుసారా అమ్మకపు కాంట్రాక్టును తీసుకొన్నాడు. కల్లు సీసా నాల్గుఅణాల చొప్పున, సారా సేరు రు- 2 చొప్పున విక్రయిస్తున్నాడు. గ్రామస్తులు కల్లు మూడుఅణాలు సీసా చొప్పున సారా సేరు రూపాయిన్నర చొప్పున అమ్మాలని కోరుతున్నారు. కాంట్రాక్టరు దీనికి అంగీకరించనందున హర్తాళ్‌ను ప్రారంభించారు.

సరిహద్దు వివాదంలో చైనా వైఖరిలో ప్రస్తుతమార్పుకు కారణం

కేరళ రాష్ట్రంలో మధ్యకాల ఎన్నికలు

జనవరి 23 నుండి ఫిబ్రవరి 24 లోగా సాధ్యం

త్రివేండ్రమ్, అక్టోబర్ 21

ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి వచ్చిన గవర్నర్ సలహాదారు పి. వి. ఆర్. రావు కేరళలో మధ్యకాలపు ఎన్నికలు జనవరి 23 మరియు ఫిబ్రవరి 24 మధ్య జరుగగలవని తెలిపారు.

విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఇంకా పోలింగ్‌కు నికరంగా ఏ తేదీలు నిర్ణయింపబడలేదన్నారు-

త్రివేంద్రం కేంద్రపాలిత మండలంగా మారుతూ భారతాధ్యక్షుని ఆమోదం కొరకు ఎదురుచూస్తున్న కొన్ని కేరళ బిల్లులగూర్చి గూడా చర్చించారు- కాని విషయమై విలేఖరులు అడుగగా అవి క్లిష్టమైన అంశాలతో కూడుకొని ఉన్నవని కేంద్రమే వానినిగూర్చి ఆలోచింపగలదన్నారు- ప్రస్తుతం కేరళ రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి పూర్తిగా అదుపులో ఉన్నదని సూచించారు-

రాష్ట్రపత్రికా సలహా సంఘం ఏర్పాటు

హైదరాబాద్, అక్టో 21

'దక్కన్ క్రానికల్' పత్రిక సంపాదకుడు శ్రీ కె- ఆర్- పట్టాభిరామన్ అధ్యక్షతన అర్జీదారు పత్రికలగల ప్రెస్ అడ్వయిజరీ కమిటీ ఒకటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికై ఏర్పాటైంది.

ఈ పత్రికా సలహా సంఘంలోని ఇతర సభ్యులు వీరు: శ్రీ ఎస్. నరోత్తమరెడ్డి (గోల్కొండ పత్రిక), శ్రీ కె- ఎస్- సుబ్రహ్మణ్యం (ఆంధ్ర జనత), అబిదలీఖాన్ (సియాసత్), మంజూర్ హసన్ (రెహనుమా దక్కన్), శ్రీ యుద్ధవీర్ (మిలాప్).

పత్రికలకు ప్రభుత్వానికి మధ్య లియొజన్ సంస్థగా పనిచేయడానికి ఇటువంటి కమిటీ ఉండాలని త్రివేండ్రంలో జరిగిన అఖిల భారత వార్తాపత్రికల మహాసభ కావించిన తీర్మానాన్ని అనుసరించి యీ కమిటీ ఏర్పాటైంది-

చేతివృత్తుల సహకార సంఘాల అభివృద్ధి

బోర్డు సలహా సంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, అక్టో 21

తృతీయ ప్రణాళికా కాలంలో చేతివృత్తుల సహకారసంఘాలను అభివృద్ధి పరచే నిమిత్తం ఈ సహకార సంఘాలకు తగువిధంగా సౌకర్యాలను కల్పించడం అత్యవసరమనీ; అఖిల భారత చేతివృత్తుల బోర్డు సహకార సలహా సంఘం ఇక్కడ జరిగిన సమావేశంలో సిఫార్సుచేసింది.

సహకార సంఘాలకు చెందిన పనివారికి కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు నెలకొల్పిన వివిధ కేంద్రాలలో ఆధునిక వృత్తివిధానాలను నేర్చుకొనడానికి అవకాశాలు కల్పించాలని కూడా సంఘం నొక్కిచెప్పింది-

రాష్ట్ర స్థాయిలో కీలక సొసైటీలను, అఖిలభారత చేతివృత్తుల సంఘాల ఫెడరేషన్ నేలకొల్పేవిషయం కూడా సంఘం పరిశీలించింది ఆయా ప్రాంతాలలోని చేతివృత్తుల సంఘాల సంఖ్యను బట్టి అవసరమైతే, ఫెడరల్ సొసైటీలను గూడా నెలకొల్పాలని సంఘం సిఫార్సుచేసింది. సాధ్యమైనంతోట్ల ప్రస్తుతం ఏర్పాటైఉన్న ఫెడరల్ సంస్థలను వినియోగించుకోవచ్చును ప్రస్తుతం 9 రాష్ట్రాలలో చేతివృత్తుల సహకార సంఘాలను అభివృద్ధిపరచే విషయమై చేతివృత్తుల సహకార సలహా సంఘాలు రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాలు ఇస్తున్నాయని సమావేశంలో పేర్కొనబడింది.

ఖనిజాన్వేషణలో శిక్షణ

సామాన్యులకు ఖనిజ చైతన్యం కలిగించే పథకం

హైదరాబాద్, అక్టోబర్ 21

సాంకేతికులు కాని వ్యక్తులకు ఖనిజాన్వేషణలో శిక్షణ నివ్వటానికి సామాన్యులకు ఖనిజ చైతన్యం కలిగించటానికి ఉద్దేశించబడిన పథకాన్నొకదానిని భారతదేశ భూగర్భ పరిశోధక సంస్థ అమలు జరుపుతున్నది.

ఈ పథకం ఆశయాలు యివి: పారిశ్రామికాభివృద్ధిలో ఖనిజాల ప్రాముఖ్యాన్ని గురించి బహుళంగా ప్రచారంచేయటం. సామాన్యులకు ముఖ్యముగా పల్లెప్రాంతాలవారికి ఖనిజాల పట్ల ఆసక్తి కలిగించి, అవి దొరికేచోట్లకి, ఆర్థికపాటి ప్రాముఖ్యాన్ని గురించి వారికి తెలియచేయటం.

పై సంస్థ అధికారి ఒకరు నిర్ణీత ప్రాంతాలలో పర్యటించి స్థానికోద్యోగులను, వారిద్వారా గ్రామస్థులను కలుసుకుని ఖనిజాలు, వాటి జాతీయ ప్రాముఖ్యాలను గురించి ఉపన్యాసాలు యిచ్చి, ప్రదర్శనలు జరుపుతారు- ఈ అధికారి, ఆయా ప్రాంతాలలో దొరుకగల ఖనిజాలను చిన్న చిన్న పెట్టెలలో పెట్టి యిస్తారు- ఆ పెట్టెలను గ్రామ సామాజిక కేంద్రాలు, విస్తరణ కేంద్రాలు, విజ్ఞాన మందిరాలు మున్నగు ప్రదేశాలలో పుంచితద్వారా మారుమూల గ్రామాల ప్రజలు వాటిని చూసే అవకాశం కల్పించడం జరుగుతుంది. ఇందువల్ల, యింతవరకు అధికారులు దృష్టి పథంలోనికి రాని ఖనిజాలు యొక్క దైనా వున్నట్లయితే, ఆ విషయాన్ని ఆ ప్రాంతీయులు వారికి తెలియచేయటానికి అవకాశ మేర్పడుతుంది-

ఈ సంవత్సరం 1959 నవంబరు, 1960 ఏప్రిల్ నెలల్లో ఖమ్మం, మెట్టు అనంతపురం, గుంటూరు, కృష్ణాలలోను వాటి చుట్టుపట్ల ప్రదేశాలలోను పని జరపాలని సంకల్పం-

నెలకు 4 వేలమంది విదేశస్తుల రాక

న్యూఢిల్లీ, అక్టోబర్ 21

భారత దేశానికి నెలకు 4 వేలమంది విదేశీయులు పర్యటనకు వస్తున్నట్లు అధికార ప్రకటన ద్వారా తెలిసింది. 1958 అక్టోబరు నుండి యీ సంఖ్య లభించింది అప్పటి నుండే విదేశస్తుల సమోదు నిబంధనలు సడలింపబడ్డాయి ఆగస్టు నెలాఖరువరకు లెక్కకట్టగా అమెరికా నుండి 17829 మంది అన్ని దేశాల కన్న ఎక్కువ. జర్మనీ నుండి 4327 మంది [రెండోస్థానం], రష్యా నుండి 3201 మంది, బర్మానుండి 2870 మంది వచ్చారని తేలింది.

భారతదేశం గురించిన చదువులు

అమెరికన్ కళాశాలల కొత్త పథకం

లించ్‌బర్గు, వర్జీనియా, అక్టో 21

ఇక్కడ మూడు చిన్న కళాశాలలు రూపొందించిన ఒక అపూర్వసహకార విద్యా ప్రణాళిక ఫలితంగా భారత దేశం, పాకిస్తాన్, చైనా జపాన్ దేశాల చదువులకు అమెరికన్ విద్యార్థులకు అవకాశం లభిస్తున్నది.

ఈ కార్యక్రమం వచ్చే శరత్కాలం నుంచి ఫోర్డు ధర్మసంస్థ మంజూరు చేసిన 1.00 000 డాలర్ల గ్రాంటుతో ప్రారంభమౌతుంది. లించ్‌బర్గు కళాశాల రందాల్ఫ్-మేకన్ స్త్రీల కళాశాల, స్వీట్ బ్రయర్ కళాశాలల సంయుక్త కమిటీ మూడు మాసాల పర్యంతం చేసినకృషి ఫలితంగా ఈ పథకం రూపొందింది భారత దేశం, పాకిస్తాన్, చైనా, జపాన్‌ల నాగరికత, సంస్కృతి విషయాల బోధనకు ఈ కార్యక్రమం తలపెట్టబడింది.

ఈ పథకం ప్రకారం భారత పాకిస్తాన్ దేశాలను గురించి ఒక సంవత్సరం చైనా జపాన్లను గురించి రెండో సంవత్సరం విద్యాబోధన జరుగవలసి ఉన్నది. ఏటా ఒక్కరు చొప్పునమూడేళ్ళలోనూ ముగ్గురు ప్రముఖ పండితులను ఈ మూడు విద్యా సంస్థలలో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు నిర్వహించడానికి సహకార అధ్యాపక నిర్వర్గోన్ని నడపటానికి ఏర్పరిస్తారు-

మరేదో ఉద్దేశాన్ని అంటగట్టవీలు లేదని ప్రధాని నెహ్రూ

కలకత్తా, అక్టో 21

భారత సరిహద్దు వివాదం గూర్చి ప్రస్తుతం చైనా ప్రవర్తనలో కాన్పిస్తున్న మార్పు వెనుక ఏదో పెద్ద ఉద్దేశమున్నదని తాము భావించడం లేదని ఇక్కడ ప్రధాని నెహ్రూ అభిప్రాయపడినారు.

పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ ప్రధాని నెహ్రూ సోవియట్ యూనియన్ విప్లవం తర్వాత స్థిరపడిపోయినదని దానికి రాజ్య విస్తరణ కాంక్ష ఏమీలేదని చైనా ఈ మధ్యనే విముక్తి పొందిన దేశం కావున ఇంకా ఆ విప్లవ తత్వం పూర్తిగా తగ్గలేదని అన్నారు-

"పాక్ పశ్చిమాల విషయంలో కృశ్చేవ్ ఏ వివాదాన్ని గూర్చి అయినా శాంతియుత పరిష్కారాన్నే కోరుతున్నారనడంలో సందేహంలేదు కాని చైనా విషయంలో నేను ఊహించుకొనగలిగేంతవరకు వివాదాల పరిష్కారంలో అట్టి ఉత్సాహం కాన్పించడంలేదు- ఇది నా తలంపు, ప్రతికలవారి అభిప్రాయం ఈ విషయంలో వేరయి ఉండవచ్చు" అని అన్నారు ప్రధాని-

చైనా భారతదేశ సరిహద్దులోకి చొచ్చుకొని రావడం భారతదేశానికి వలసవస్తున్న టిబెటు శాంతికోరుల అటకాయించడానికై ఉండవచ్చునని తలచవలసివస్తున్నదని పూర్వం ఈశాన్య సరిహద్దున చైనా సైన్యాలు ఉండేవి కావని టిబెటు సంఘటన తర్వాత అవి కాన్పిస్తున్నాయని అన్నారు- టిబెటుపై చైనా ఆధిపత్యాన్ని భారతదేశం ఏనాడో గుర్తించినదని తిరిగి ఆ ప్రసక్తి లేదని టిబెటు సమస్య సమితిలో చర్చింపబడటానికి భారతదేశం సుముఖంగా లేకపోవడానికి అనేక కారణాలున్నాయనీ ఈ సమస్య చర్చింపబడినా టిబెటు ప్రజలకుకలుగబోయే ప్రయోజనమేమీ లేదని వివరించారు—

పశ్చిమ బెంగాల్‌లో వరదల వల్ల కలిగిన నష్టాన్ని ప్రస్తావిస్తూ వరదల ఏదేశం అవలేదని వీలయినంత వరకు జాగ్రత్తల తీసుకొనడం వరద బాధితులకు తోడ్పడటమే చేయవలసిన పని అని అన్నారు-

వరద ప్రాంతాల పర్యటన

పశ్చిమ బెంగాల్‌లో వరద దెబ్బతిన్న జిల్లాల స్వయంగా పరిశీలించే నిమిత్తం ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడికి వచ్చారు- డమ్‌డమ్ విమానాశ్రయానికి ప్రధాని విమానం ఉదయం 10-5 నిముషాలకు చేరినది-

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి- సి- రాయ్ ఆతని మంత్రివర్గ సభ్యులు ఉన్నతాధికారులు శ్రీ నెహ్రూకు స్వాగతం చెప్పారు. పదిహేను నిముషాలువిమానాశ్రయంలో ఆగినతరువాత హెలికాప్టర్‌లో డాక్టర్ బి. సి. రాయ్ పశ్చిమ బెంగాల్ రిలీఫ్ మంత్రి పి. సి. సేన్‌తో వరదప్రాంతాల చూచే నిమిత్తం బయలుదేరారు.

ప్రధాని బయలు దేరిన కొద్దిసేపటికే కేంద్ర న్యాయమంత్రి ఎ-కె-సేన్ ఐ-ఎ-ఎఫ్- డకోటాలో వరద ప్రాంతాల చూడటానికై బయలు దేరారు- ఈతని వెంట పశ్చిమ బెంగాల్ రెవెన్యూమంత్రి బి-సి-సిన్హా ఇరిగేషన్ మంత్రి అజయ ముఖర్జీ ఇలా పాల్ చౌదరి ఎం-పి- వెళ్ళగలరు.

నెహ్రూతోవెంట కలకత్తాకు వచ్చిన కేంద్ర ఇరిగేషన్ మంత్రి హఫీజ్ ఇబ్రాహిం ఇక్కడే ఆగిపోయారు.

మిడ్నాపూర్ జిల్లాలోని గోపీగంజ్‌కు ప్రధాని నెహ్రూ ఉదయం 10-55 నిముషాలకు వచ్చారు- ఇక్కడి నుండి హుగ్లీ జిల్లాలోని ఖానాకుల్‌కు బయలుదేరారు- ఖానాకుల్‌కు చేరిన తరువాత భారత ప్రధాని డాక్టర్ బి. సి- రాయ్ వెంట జీపులో వరద దెబ్బతిన్న ప్రాంతాల పర్యటనకు వెళ్లారు-

సాయంత్రం 4- 2 నిముషాలకు ప్రధానినెహ్రూ బృందం కలకత్తాకు తిరిగివచ్చినది-

సర్దార్ పటేల్ విగ్రహ స్థాపన

హైదరాబాద్, అక్టోబర్ 21

రాష్ట్ర శాసనసభ ఎదురుగా గల రోడ్డుమధ్యసలంలో సర్దార్ వల్లభాయి పటేల్ విగ్రహస్థాపనకు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రు. 8[illegible] వేల మంజూరుచేసినది. ఈ విగ్రహస్థాపన జనవరి 26 న జరుపబడాలని నిర్ణయించినది.

ఇంకా కార్పొరేషన్ రు- 17-5 లక్షల వ్యయంతో దోమల్‌గూడాలో 164 రెండు గదుల ఇండ్లనిర్మాణానికి నిర్ణయించినది.

ఉప్పునీటినిమంచినీరుగా మార్చే తొలియత్నం

సిరాక్యూజ్‌లో ప్రారంభోత్సవం

సిరాక్యూజ్, అక్టో 21

ఘనీభవింపజేసే పద్ధతి ద్వారా సముద్రజలాన్ని మంచినీరుగా మార్చే ప్రయోగంలో తొలియత్నం ఇప్పుడు యిక్కడ పనిచేస్తున్నది.

మూడున్నర అంతస్తులుగల యీ ప్రయోగ యంత్రం రోజుకు 15వేల గ్యాలనులు మంచినీరు తయారు చేయగలదు. దీన్ని ప్రభుత్వ కాంట్రాక్టు క్రింద ఈనగరంలోని కారియర్ కార్పొరేషన్ నిర్మించింది- సముద్రజలంలోని ఉప్పును తీసివేసే పరిశోధక కార్యక్రమాన్ని ఈకంపెనీ 1950లో ప్రారంభించింది-

గత సంవత్సరం కాంగ్రెసు ఆమోదించిన కోటి డాలర్లతో అమెరికాలో నిర్మించిన అయిదు ప్రయోగయంత్రములలో మంచినీటి తయారీకి ఏ విధానము అవలంబించాలో నిర్ణయించడానికి ఈబోర్డును ఏర్పాటు చేయటం జరిగింది.

తూర్పుతీరంలో యేర్పాటు చేయబోయే ప్రయోగయంత్రంలో కారియర్ కంపెనీ రూపొందించిన పద్ధతిని ప్రయోగిస్తున్నారు-

ఈ ప్రయోగ యంత్రపు పాటవ పరీక్షలలో సముద్రజలాన్ని, కృత్రిమ సముద్రజలాన్ని కూడా ఉపయోగిస్తారు. వచ్చేవసంతఋతువు ప్రారంభములో ఈయంత్రాన్ని ఒక సముద్ర తీరంలో అమర్చి పరుపగా పాటవపరీక్షలు చేసారు.

సహకార వార్తాపత్రికలు సంస్థలు

ప్రోత్సహించడానికై మూడవ ప్రణాళికలో డబ్బు కేటాయించాలని అభ్యర్థన

జైపూర్, అక్టో 21

రాజస్థాన్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ సర్వసభ్య సమావేశము ఒక తీర్మానంలో దేశమందు సహకార వార్తాపత్రికలు మరియు వార్తాసంస్థల అభివృద్ధికిదోహదమిచ్చేందుకై మూడవ ప్రణాళికలో తగుమొత్తాన్ని కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని, ప్లానింగ్ కమిషన్‌ను అర్థించింది.

సహకార వార్తాపత్రికలు, వార్తాసంస్థలను గూర్చి కేంద్ర ప్రభుత్వ మంత్రులు ఈవరకేవలుమారులు ప్రస్తావించడం జరిగిందనీ ఇది చాలామంచి విషయమనీ అయితే ఇందుకై మూడవ ప్రణాళికలో తగుడబ్బును ఇట్టి పథకాల అమలుకు కేటాయించాలని ఈ సంఘం కోరింది.

అంటార్కిటిక్ ప్రాంతం

సోవియట్ ప్రతిపాదనలు

వాషింగ్‌టన్, అక్టో 21

అంటార్కిటిక్ ప్రాంతాన్ని సైనిక ఆయుధాలకు అతీతంగాఉంచాలని 12 దేశాల అంటార్కిటిక్ మహాసభకు సోవియట్ యూనియన్ తన ప్రతిపాదనలను అందజేసినదని తెలుస్తున్నది.

బొంబాయిలోని పిల్మ్స్ డివిజను ఆఫీసియేటింగ్ కంట్రోలరుగా శ్రీ ఎస్- కె. శామన్, ఐ-ఎ. ఎస్- 1959 అక్టోబర్ 3 వ తేదినుంచి మరొక నెలవరకు నియమింపబడినారు

నానావతి నిర్దోషిగ జ్యూరి అభిప్రాయం

కేసును హైకోర్టుకు నివేదింప జడ్జి నిర్ణయం

బొంబాయి, అక్టో 21

ప్రేం అహూజాను హత్య చేసిన నేరానికి విచారింపబడిన కమాండర్ కె.ఎం- నానావతి నిర్దోషి అని తొమ్మిదిమందిగల జ్యూరీ మెజారిటీఅభిప్రాయాన్ని ప్రకటించింది.

జ్యూరీలో ఎనిమిదిమంది నానావతి నిర్దోషిగా అభిప్రాయపడగా ఒకరు మాత్రం వ్యతిరేకించారు.

జడ్జి ఆర్-బి- మెహతా జ్యూరీ అభిప్రాయంతో అంగీకరించక న్యాయప్రయోజనాల దృష్ట్యా ఈ కేసును హైకోర్టుకు నివేదించుటకు నిర్ణయించారు-

కమాండర్ నానావతిపై ఇండియన్ పీనల్‌కోడ్ 302మరియు 304 [1] సెక్షనుల క్రింద ప్రేమ్ అహూజాను హత్యచేసినట్టు నేరం ఆరోపింపబడినది. జ్యూరీ ఈ రెండు సెక్షనుల క్రింద చేయబడిన ఆరోపణల తోసివేశారు.

జ్యూరీ తన తీర్పును ఇచ్చినప్పుడు కోర్టుగదిలో ప్రేక్షక సమూహం హర్షధ్వానాలను కరతాళధ్వనులనుచేసింది- అక్కడివెంటనే అగదివద్ద మూగిన ప్రజాసమూహాన్ని వెళ్ళగొట్టుటకు ఉత్కర్షు చేశారు- ప్రేక్షకుల ప్రవర్తన అత్యంత రభసగా ఉన్నదని అన్నారు-

జ్యూరీ నిర్ణయానికి రావడానికి రెండుగంటల 15 నిముషాలు తీసుకొన్నారు- చీఫ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సి-ఎం- త్రివేది నానావతిని నావల్ కస్టడీనుండి పోలీస్ కస్టడీకిమార్చాలని కోరారు-డిఫెన్స్ తరపు న్యాయవాది పోలీసు కస్టడీలోని నిర్బంధానికే నావల్ కస్టడీలో ఉంటాయి గావున కమాండర్ నానావతిని పోలీసుకస్టడీలోనికి మార్చవలసిన అవసరం లేదన్నారు- జడ్జి దోషిని ప్రస్తుతానికి నావల్ కస్టడీలోనే ఉంచుతూ దానిలో ఏమైనా అవసరతవసలున్నచో తనకు పిర్యాదు చేయమన్నారు- హైకోర్టుకు కేసును నివేదించడంలో తిరిగిఇక్కడ వేరే పాక్షాన్ని పొందుపరచవలసిన అవసరం లేదన్నారు- .....

లాంగ్జూనుండి చైనా సేనల ఉపసంహరణ

పి- ఎస్.పి- ప్రధాన కార్యదర్శి శ్రీ గోరే హర్షం

పూనా, అక్టో 21

లాంగ్జూ స్థావరం నుండి చైనా సేనలు ఉపసంహరింప బడడం భారతీయుల సమైక్యతా జాతీయతల విస్పష్ట విజయానికి తార్కాణమని పి. ఎస్- పి. ప్రధానకార్యదర్శి శ్రీ ఎస్. ఎ. గోరే [ఎం. పి.] నేడొక ప్రకటన చేశారు.

భారత కమ్యూనిస్టుల గూఢచారి తత్వంఎంతమాత్రంభారత ప్రజాభిప్రాయం కాజాలదని కమ్యూనిస్టు చైనా భావించింది- ఉభయ దేశాల మధ్య స్నేహాన్ని కోరేవారు ప్రతివారూ లాంగ్జూనుండి చైనా దళాల ఉపసంహరణతోపాటు గత వాల్లు సంవత్సరాలుగా ఆక్రమింపబడి ఉన్న ప్రాంతాలనుండి కూడా చైనాదళాల ఉపసంహరణ జరిగి మక్ మోహన్ రేఖ పరిహద్దు గుర్తింప బడాలన ఆశించాలి అని శ్రీ గోరే అన్నారు.

విస్తృత సేద్యంద్వారా ఉత్పత్తి హెచ్చింపు

ఏడురాష్ట్రాల ఆహారమంత్రులతో వచ్చేవారం చర్చలు

కొత్తఢిల్లీ, అక్టోబరు 21

నిర్ణీత ప్రాంతాలలో విస్తృత వ్యవసాయంద్వారా ఆహార ధాన్యాల ఉత్పత్తిపెంచే విషయం ఏడురాష్ట్రాల ఆహార మంత్రులు మరియు కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రాంగం మధ్య వచ్చేవారం యిక్కడ చర్చలు ప్రారంభం కాగలవు-

బియ్యం ప్రధానంగా పండే వాల్గు రాష్ట్రాలలోను, గోధుమ ప్రధానంగా పండే రెండు రాష్ట్రాలలోను తొలుత ఈ ప్రయోగం చేయబడుతుంది- జొన్నలు, కాయధాన్యాల ఉత్పత్తి విషయంలో మరొక రాష్ట్రం తీసుకొనబడుతుంది- ఈ పైలెటుప్రాజెక్టు నిర్వహణకయి ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్కజిల్లా చేపట్టబడుతుంది-

వరద బాధితులకు ఔషధాలు

అమెరికానుండి 6 వేల డాలర్ల మేరకు సప్లయి

కలకత్తా, అక్టోబరు 21

అవధికారరీత్యా యీ వేళ కలకత్తాచేరిన అమెరికన్ నౌకా దళపు డిస్ట్రాయరునౌక జాన్ మెక్కెయిన్ సుమారు 5,000 డాలర్ల సూత్రమిమి పంపారక ఔషధాలను భారత ప్రభుత్వం తలపెట్టిన వరద బాధితుల సహాయ కార్యక్రమాలకుగాను చేరవేసింది-

భారతదేశంలో ప్రస్తుతం జరుగుతున్న వరదబాధిత సహాయ కార్యక్రమాలలో అమెరికా చేసిన మొత్తం సహాయం వీటితో కలుపుకొని 10,000డాలర్లుమేరకుఉంటుంది (తన జాతీయ సహాయవిధికి విరాళాలు ఇవ్వవలసిందిగా ప్రధాని నెహ్రూ చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని అమెరికా కాయకార కార్యాలయం 25,000 రూపాయలు పంపించిన విషయం అమెరికా రెడ్‌క్రాస్ సంస్థ 6 వేల డాలర్లు పంపిన సంగతి రెండు దినాల క్రితమే ప్రచురించాం)

అమెరికన్ ప్రభుత్వపు పి- ఎల్- 480 చట్టరీత్యా భారతదేశంలోని అమెరికన్ స్వచ్ఛంద సంస్థలు పంపిణీ చేస్తున్న పాలు, గోధుమ, మొక్కజొన్నలు మొదలైన ఆహార పదార్థాలను పశ్చిమ బెంగాల్ వరద బాధితులకు కేటాయించారు.

గూడ్సుబండి ఇంజిను మూడు వాగెన్లు బోల్తా

ఒకనిమృతి, ముగ్గురికి గాయాలు

బొంబాయి, అక్టో 21

సెంట్రల్ రైల్వేలోని జబ్బల్‌పూర్ డివిజన్‌లోనినాశాంతిసెక్షన్‌పై గతరాత్రి ఒక గూడ్సుబండి ఇంజను మూడు బాగెన్‌లు పట్టాలు తప్పిపోవడంవల్ల ఒక రైల్వే ఉద్యోగి మరణించాడు, మరో ముగ్గురు రైల్వేఉద్యోగులకు గాయాలు తగిలాయి-

దిపావళి సందర్భంగా ముందుగా వేతనాలు

హైదరాబాదు, అక్టో 21

ఈనెల 30, 31వ తేదీలందు దీపావళిపండుగ కావున రాష్ట్ర ప్రభుత్వం తన ఉద్యోగులకు అడ్వాన్సుగా వేతనాలు ఇచ్చుటకు ఉత్తర్వు చేసినది.

ప్రాంతీయ భాషలలో డిపార్టుమెంటల్ పరీక్షలు

హైదరాబాద్, అక్టో 21

ప్రాంతీయ భాషలలో హయ్యర్, లోయర్ గ్రేడుల డిపార్టుమెంటల్ పరీక్షలు హైదరాబాదు సుల్తాన్‌బజారులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1959 అక్టోబరు 26-27వ తేదీలలో జరుగనున్నట్లూ, పరీక్షల షైడ్యూల్ ప్రవేశమనుమతి పత్రాలు అభ్యర్థుల దరఖాస్తు ఫారములను అందజేసిన అధికార్లకు పంపించబడినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల కమీషనరు జారీచేసిన ఒకప్రకటన తెలుపుతున్నది-

శాస్త్ర పరికరాల తయారీకి కేంద్ర సంస్థ

ఏర్పరచాలని కేంద్రశాస్త్ర పారిశ్రామిక పరిశోధనా సంస్థ కార్యవర్గం నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టో 21

కేంద్ర శాస్త్ర పారిశ్రామిక పరిశోధనా సమితియొక్క కార్యవర్గం శాస్త్రీయ పరికరాల తయారీకి ఒక సంస్థను ఒక పెట్రోలియం శాస్త్ర పాఠశాలను ఏర్పరచాలన్న పథకానికి తమ ఆమోదం తెలియ జేశారు. కేంద్ర శాస్త్రీయ పరికరాల సంస్థ పాఠశాలలోనూ, పరిశోధనా గారాలలోనూ, పారిశ్రామిక రంగంలోనూ పనికివచ్చే అన్నిరకాల శాస్త్రీయ పరికరాల్ని దేశంలో తయారు చేయడం ప్రోత్సహిస్తుంది డెహ్రాడూన్‌లోఏర్పడలోయే పెట్రోలియం శాస్త్ర పాఠశాల, పెట్రోలియం ఇంధన వాయు విషయాలలో శిక్షణకీ పరిశోధనకీ ఏర్పాట్లుచేస్తుంది-

కార్యవర్గం వివిధ రంగాలలో 88 పరిశోధనా పథకాలకి ఆమోదం తెలిపారు- వివిధ విషయాలలో విద్వత్ గోష్ఠి కోసం ఆరుగోష్ఠులు ఆమోదించారు- .....

రత్నగిరి అను బోటు మునుక

సూరత్, అక్టో 21

85 టన్నుల రత్నగిరి అను దేశీ బోటు భావనగర్ నుండి బొంబాయికి సామాను తీసుకొని వెళ్ళుతూ ఇక్కడికి 25మైళ్ల దూరంలో మునిగినది-

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి 24-10-59 తేదీ ఉ. 6-20 గంటలకు రైలుదేరి కర్నూలు వెడతారు- అచ్చటనుండి అనంతపురం జిల్లాలోని ఇల్లూరుకివెళ్ళి అక్టోబరు 26 వ తేదీ ఉ. 5-11 గంటలకు హైదరాబాదుకు తిరిగి వస్తారు-

సాలీనా 20 శాతం విద్యుదుత్పత్తి పెంపుదల

అలాగే 18 శాతం మేరకు వాడకం కూడా పెరిగింది

న్యూఢిల్లీ, అక్టోబర్ 21

భారతదేశంలోని పబ్లిక్ విద్యుత్కేంద్రాలు 1959 జూన్‌లో మొత్తం 120 కోట్ల 3లక్షల కిలోవాట్ల విద్యుత్తును ఉత్పత్తిచేశాయి అందులో 96 కోట్ల 33 లక్షల కిలోవాట్ల విద్యుత్తును వాడకందార్లకు విక్రయించారు.

1958 జూన్‌లో 100 కోట్ల 91 లక్షల కిలోవాట్ల విద్యుత్తు ఉత్పత్తి కాగా, 81 కోట్ల 7 లక్షల కిలోవాట్ల విద్యుత్తును వాడకందార్లకు విక్రయించారు. 1951 జూన్‌లో 49 కోట్ల 96 లక్షల కిలోవాట్ల విద్యుత్తు ఉత్పత్తి అయింది.40 కోట్ల 88 లక్షల కిలోవాట్ల విద్యుత్తు వాడకందార్లకు విక్రయించబడింది. ఈ లెక్కలనుబట్టి సాలీనా విద్యుదుత్పత్తి 20 శాతము పెరుగుతోందని తెలుస్తోంది. వాడకం కూడా 18 శాతం పెరిగింది-

813 పబ్లిక్ విద్యుత్ సరఫరా సంస్థల వద్దనుంచి అందిన సమాచారాన్నిబట్టి 1959 జూన్ నెలకుఅఖిల భారత విద్యుత్ సరఫరా లెక్కలు తయారుచేశారు.

ఇటీవల వచ్చిన వరదలవలన బిక్కవోలు-వర్సాపురపుపేట రోడ్డు [1/7] పై నిలిచిపోయిన రాకపోకలు తిరిగి ప్రారంభమైనవి-

లావోస్ వామపక్ష నాయకులబహిరంగ విచారణ

లియంచైన్, అక్టోబర్ 21

విన్స్‌పోఫాన్ వాంగ్ మరియు లావోస్‌లోని వామపక్షమగు నియో లావోహక్సత్ పార్టీకి చెందిన పదుగురు నాయకులు సోమవారం ఒక సివిల్ కోర్టులో బహిరంగంగా విచారింపబడగలరు- వీరిని కోర్టుముందు ఉంచిన తర్వాతనే వీరిపై చేయబడిన ఆరోపణలు వెల్లడిచేయబడుతవి.

హిందూస్థాన్ విమాన కంపెనీ ఉద్యోగి సర్వీసునుంచి బర్తరఫ్

బెంగుళూరు, అక్టోబరు 21

హిందూస్థాన్ విమాన కంపెనీ కాలూరు కొనుగోళ్ల శాఖకు చెందిన ఒక ఉద్యోగిని దుర్గుణత కారణంగా బర్తరఫ్ చేశారు ఆ కంపెనీ మేనేజిమెంటు నెలకొల్పిన విచారణ సంఘం ఆ ఉద్యోగి 1954-1958 సంవత్సరాలమధ్య తన అధికార హోదాను వినియోగించికొన్ని కంపెనీతో అవినీతి విధానాలు అవలంబించారని నిర్ణయించింది. భారత ప్రభుత్వ ప్రత్యేక పోలీసు శాఖ బెంగుళూరు శాఖవారు పై నేరాన్ని దర్యాప్తుచేశారు.

గ్రీకు ప్రధాని నెహ్రూతో చర్చలు

కలకత్తాకు వచ్చిన గ్రీకు ప్రధాని నెహ్రూతో సోవియట్ యూనియన్ విప్లవం తర్వాత స్థిరపడిపోయినదని దానికి రాజ్య విస్తరణ కాంక్ష ఏమీలేదని చైనా ఈ మధ్యనే

ఐక్యరాజ్య సమితిలో టిబెట్ సమస్య

ఇండియా వైఖరికి

శ్రీ సి. రాజగోపాలాచారి విమర్శ

మద్రాసు, అక్టో 21

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి నేడొక ప్రకటనలో ఐక్యరాజ్య సమితిలో టిబెట్ సమస్యపై చర్చ ప్రారంభమైనప్పుడు ఇండియా అవలంబించిన వైఖరిని విమర్శించారు.

నెహ్రూ తటస్థవిధానంతో తానంగీకరిస్తానని, అయితేనేమి సమస్యపైనా సమితిలో చర్చించాలనే ప్రాథమిక సూత్రాన్ని ఇండియా కాదనడంతోచోద్యంగా ఉన్నదని ఆయనన్నారు-

చైనాకు సమితిలో సభ్యత్వం లేకపోవడం తప్పేఅయినా టిబెటులాటి ముఖ్యసమస్యను సమితి చర్చించకపోవడం పొరబాటని రాజాజీ అన్నారు.

మీ పిల్లలను అదుపులో పెట్టండి

ఒక వేళ వారు పుస్తకమును 15 ఇంచుల ఎడముగాపెట్టి చదువు అభ్యాసముగలవారైన లేక అధికముగా వంగి వ్రాయువారైన మరియు దూరపుచిహ్నములను కండ్లు చిట్లించి చూచువారైన లేక దీపమును యెదురుగాపెట్టి చదువు, వ్రాయువారైన యీ పద్ధతుల వల్ల కండ్ల చూపులకు నష్టము కలుగును. ఇట్టిపిల్లలకు క్యాల్షియం లేక పాలు అధికంగా వాడండి. మరియు వెంటనే ప్రత్యేక పరీక్షకునితోనైన పరీక్ష చేయించండి.

మేనేజర్ పోరూం:

డాక్టర్ లుఖ్మాన్

(నేత్ర పరీక్షకులు)

జనతా ఆప్టీషియన్

నిజాంపాహిరోడ్,

ఫోన్ నెం. 5141 హైదరాబాద్

స్త్రీలకు వర్తా యేర్పాటు కలదు

కంటి జోడు కొనువారి నుంచి ఫీసు తీసికొనబడదు.

డాక్టరుగా ఉండండి

గృహంలో వుండి, పోస్టల్ ట్యూషన్ ద్వారా గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజీనుండి డిప్లొమా సర్టిఫికెటు పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి:-

Indian Institute of Homeopathy,
(W-80 Gopalbagh.
AMRITSAR.

4 వ సంయుక్త వారము.

గురుదత్ వారి

కాగజ్ కా ఫూల్

అశోక్

హైదరాబాద్.

మనోహర్

సికింద్రాబాద్.

ఆటలు: 6-30, & 9-30.

జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

(Trupix)

6 వ సంయుక్త వారము

వి. శాంతారామ్ వారి

పిన్న వయసు

తా: సంధ్య, మహిపాల్, వందన, కేశవరావుదాటి.

ప్రభాత్ ప్యారడైజ్

హైదరాబాద్. సికింద్రాబాద్

ఆటలు. 6-15, 9-30 గం.

[Nima]

వికారి సం॥ ఆశ్వయుజ బ॥ పంచమి ఈ 8 46 మృగశిర ప 12-48 రా ప 10-10 మొ॥ 11-57 వరకు (శాలివాహన శకము. 30-7-1881) 1959 అక్టోబర్ 22 గురువారము

సుఖసాధనము

"కుటుంబము నందు సోదరులొండొరులు ప్రేమతో ప్రవర్తించగలరు. ఒకరి కొకరు బద్ధశత్రువులు కాగలరు. నిర్దయవలననే సోదరులొండొరులు వైరము పూనుచుందురు. మామూలు వైరికి సోదరునికి తెలిసినంతగ మనరహస్యము తెలియదు. సోదరుడు కేవలము ప్రేమ హృదయమునే గాక సంకుచిత హృదయమునుగూడ కలిగియుండగలడు. ప్రపంచములో కెల్లను మిత్రుడుగాని, సోదరుడుగాని యెక్కువగా ప్రేమించుచుండును."

— వినోబా.

గోలకొండ పత్రిక

స్థాపన సం. 1860

1959 అక్టోబర్ 22

గురువారము

ఉభయ నగరాల అభివృద్ధి

ఈవారము హైదరాబాదు నగరములో మేయర్ గారి గౌరవార్థము ఒక సభజరిగినది. ఆసభలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రిగారుకూడ పాల్గొని చేసిన ప్రసంగములో హైదరాబాదు, సికింద్రాబాదు నగరాల అభివృద్ధినిగూర్చి ప్రస్తావించి, మూడవ పంచవర్ష ప్రణాళికలో ఇందుకొరకు మూడు కోట్ల రూపాయలను కేటాయించినామని తెలివినారు; ఈ సందర్భమున ఆర్థిక మంత్రిగారు తమ ఉపన్యాసములో "... రెండు కార్పొరేషన్లు కలిసిపోయినచో, నగరాభివృద్ధికి తగినంత అవకాశము కలుగగలదు; తత్ఫలితముగా దేశములోని పెద్ద నగరాలలో నొకటిగా హైదరాబాదు పట్టణము రూపొందగలదు" అని తెలిపియున్నారు. రెండునగరాల కార్పొరేషన్ల యేకీకరణ సమస్యనుగూర్చి ఈ మధ్య సంవత్సరాలనుండి ఆలోచనలు జరుగుచున్నవి. హైదరాబాదు కార్పొరేషన్ సభ్యులు ఇందుకు అనుకూలముగానున్నారని యీమధ్యన హైదరాబాద్ మేయరుగారు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూను కలిసి చెప్పినట్లు వార్తలువ్రకటితమైనవి. త్వరలో యీవిషయమై ఉభయ కార్పొరేషన్ల హృదయ పూర్వక అమోదముతో ఉచితనిర్ణయము జరుగగలదని ఆశించవచ్చును.

ఆంధ్రప్రదేశ్‌కు రాజధానీ నగరమైన తరువాత హైదరాబాదు పట్టణము మీద ప్రజల యొత్తిడి చాల యెక్కువైనది; రాష్ట్రములోని వివిధప్రాంతాల నుండి రాజధానీనగరానికి రాకపోకలు చేయువారి సంఖ్యకూడ బాగుగా పెరిగినది; ఉద్యోగ రీత్యా మరియు వివిధవృత్తుల రీత్యా, యీపట్టణానికివచ్చి నివసించుచున్న వారి సంఖ్య తగినంతగా అతిశయించినది. ఈజనాభా పెరుగుదలను దృష్టిలో నుంచుకొని నగర సౌకర్యాలను అభివృద్ధి చేయవలసిన అవశ్యకత కలదు. ఈవిషయమై ఉభయ కార్పొరేషన్లు తప్పక శ్రద్ధ వహించి, సత్వరముగా కార్యసాధనగావించవలసియుండును.

ఉభయనగరాల అభివృద్ధిని గూర్చి ఒక ప్రత్యేక పథకము ప్రకారము పని జరుగవలసియుండును. హైదరాబాదుపట్టణమునందలి మూసీనదికి ఆవలివైపున నున్న ప్రాచీన పట్టణ భాగమును అభివృద్ధిచేయుటకు ఎంతయో అవకాశము కలదు. ఈ అవకాశమునుగూర్చి ఇప్పటివరకు తగినశ్రద్ధ తీసికొనబడినట్లు కానరాదు. విశాలమైన భవనాలు యీప్రాంతమున యెన్నియోకలవు. వీనినిగూడ నగర అవసరాల కొరకు ఉపయోగించుకొను సమస్యను గూర్చి ఆలోచించుట బాగుగా నుండగలదు. హైదరాబాదు నగరాభివృద్ధి కొరకు ఒక మాస్టర్ ప్లాన్ సిద్ధముచేయబడినట్లు తెలియుచున్నది. ఈప్లాన్ ప్రకారము పని సత్వరముగా ప్రారంభము కావలసియుండును. ఈ నాటి అవసరాలను గమనించి, నగర సౌకర్యాలను పెంపొంద చేయవలసి యుండును.

తమ గౌరవార్థము జరిగిన యీసభలో సన్మాన పత్రానికి సమాధానము యిచ్చుచు, హైదరాబాదు మేయర్ గారు "...నగరములోని ముక్కిపేటలను బాగుచేయుట కొరకు కార్పొరేషన్ముందు ఒక పెద్ద కార్యక్రమము కలదు. ...తగినంతగా గ్రాంటులను మరియు అప్పులనుమంజూరుచేసి, రాష్ట్ర ప్రభుత్వము కార్పొరేషన్‌కు సహాయపడుచున్నది. ...పౌర సౌకర్యాలకొరకు యీ ఫసలీలో, యేబది లక్షల రూపాయలనుఖర్చుపెట్టుటకొరకు కార్పొరేషన్ ఆలోచించుచున్నది" అని తెలిపియున్నారు. ఈ ప్రకటన సంతోషకరమైనది. నగరములోని ముక్కిపేటల పరిస్థితి అత్యంత దుర్భరముగా నున్నది. ఈవిషయమై సంపాదకీయముగా మేము బహుపర్యాయములు ప్రస్తావించియున్నాము. మేయర్ గారు పరిస్థితిని గమనించుట ప్రశంసనీయమైన సంగతి. ఈ ముక్కిపేటలను బాగుచేయుట మన కార్పొరేషన్ పరిష్కరించవలసిన తత్క్షణసమస్య. నగర పరిశుభ్రతకూడ యీ మధ్యన సంతృప్తికరముగా నుండుట లేదు. మ్యునిసిపల్ కార్పొరేషన్‌వారు యీవిషయమై పరిశీలించి, అవసరమైన యేర్పాటులను చేయవలసి యుండును. నగరాభివృద్ధి కొరకు ఖర్చు చేయు ప్రతిపైసకూడ సద్వినియోగమగునట్లు చూడవలసి యుండును.

మధ్యప్రదేశ్‌కు చెందిన ఎం. పి. అరెస్టు

144 వ సెక్షన్‌ను ధిక్కరించినందుకు

ఇందోర్, అక్టోబర్ 21

భోపాల్ నగరంలో విధించబడిన 144వ సెక్షన్‌ను ధిక్కరించినవీరంపై మధ్యప్రదేశ్ శాసన సభ్యుడు ఎస్. టి. యు సి. అధ్యక్షుడు శ్రీ రామ్‌సింగ్ భాయి వర్మ, [ఎం. పి.] నేటి ఉదయము అరెస్టు చేయబడినారు.

ఆయన సెప్టెంబర్ 28 న ఐ. ఎన్. టి. యు. సి కార్మికుల సంరక్షణపునకు నాయకత్వం వహించారు.

సరిహద్దులోని బాటల్ని సర్వే చేస్తున్న చైనా బృందాలు

పట్టుకొని ప్రశ్నించగా "సీతాకోకచిలుకల సేకరణ" కని వింతజవాబు

కలకత్తా, అక్టో 21

ఒక చైనాదళం యిటీవల కాలింపాంగ్ ప్రాంతంలో పశ్చిమ బెంగాల్‌లో ప్రవేశించినట్లు యిక్కడికి చేరిన అధికార సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది

అయితే యీ సమాచారం అధికార వర్గాలవారికి అందేలోగా ఆ దళం అడవులలోనికి పరారి అయినట్ట ఆతరువాత వారి జాడ కానరాలేదు.

కాలింపాంగ్‌కు 10 మైళ్ళ దూరములోగల లావా గ్రామ ప్రజలు సవాలుచేయగా "సీతాకోక చిలుకల సేకరణకు" అలా వచ్చామని చైనావారు చెప్పారట.

ఈ దళం టిబెట్ సరిహద్దుకు అనుకొని ఉన్న మార్గాల్ని సర్వే చేస్తున్నదని హిమాలయ అడవులలో ఏనుగులు తిరిగే మార్గంలో పనిచేస్తున్నదని అధికార వర్గాలదర్యాప్తు పలవలేదింది.

అలాంటి చైనా సర్వే బృందాలు అనేకం యిటీవల ఇండో-టిబెట్ సరిహద్దున దాటి, యింకా భూటాన్, సిక్కింలలోనూ పనిచేస్తున్నాయని ఒక అధికార ప్రతినిధి అన్నారు.

రేడియో తరంగాల ద్వారా కీటక సంహారం

వాషింగ్టన్, అక్టో 21

అమెరికా వ్యవసాయ శాఖకు చెందిన శాస్త్రవేత్తలు రేడియో తరంగాల ద్వారా ధాన్యాదులకు పట్టే క్రిమి కీటకాలను కొలిది సెకండ్లలో సంహరించేపద్ధతి కనిపెట్టారు. ప్రపంచ మంతటా ఈ పురుగులవల్ల ప్రతియేటా జరుగుతున్న నష్టం ఇంతింతకాదు. వీరు జనింపచేసిన రేడియో ఫ్రీక్వెన్సీలు 60 నుంచి 66 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణాన్ని కలిగిస్తాయి ఈ వేడికి క్రిమి కీటకాలు మరణిస్తాయి; ధాన్యాలను చెడగొట్టేటంత వేడి కాదు ఇది ఈ పద్ధతిని అందరూ అనుసరించే పరిస్థితిని వ్యవసాయశాఖవారు చేస్తున్నారు

లోహాలంత గట్టిగా ఉండే ప్లాస్టిక్ వస్తువులు

లోహాలకు బదులుగా అనేక వస్తువులను తయారు చేయడానికి వీలైన గట్టి ప్లాస్టిక్ పదార్థాన్నొకదానిని డ్యూపాంట్ కంపెనీవారు తయారు చేశారు. దీనిపేరు డెర్లిన్, ఇంతవరకు ప్లాస్టిక్‌లలో ఇంత గట్టిదిలేదు. తలుపు పిడులు, మోటారు శరులు డాన్ బోర్డులు, పంపులు మొదలైన 500 రకాల వస్తువులను దానితో తయారు చేయవచ్చు.

అయితే, లోహాల అవసరం లేకుండా ఇది చేయలేదు. ఎందుకంటే దీనిని అతకడం కష్టం; అల్ట్రా వయొలెట్ కిరణాలవల్ల ఈ పదార్థంతో తయారుచేసిన వస్తువుల రంగులు పోతాయి.

ఉక్కుకంటె గట్టిదీ. అల్యూమినియమ్ కంటె తేలికైనది

మాస్కో, అక్టో 21: సోవియట్ శాస్త్రజ్ఞులు సిలాల్ అనే ఒక క్లాస్ మైట్రో ప్లాస్టిక్ పదార్థాన్ని తయారుచేశారు, యిది ఉక్కు కంటె గట్టిగానూ, అల్యూమినియమ్ కంటె తేలికగానూ వుంటుంది. అది విపరీతమైన ఉష్ణోగ్రత మార్పులకు తట్టుకోగలదు: 1000 డిగ్రీల సెంటిగ్రేడ్‌కు వేడిచేసి, నీళ్లలో వేసినా అదిపగిలిపోదు- మరీ ఎక్కువగా వేడిచేస్తేనే మెత్తబడుతుంది. దీనిని బాల్ బేరింగులు, కొన్నిరకాల గొట్టాలు తదితర వస్తువులను తయారుచేయడంలో వుపయోగిస్తారు- (టాస్).

ఫ్యాక్టరీలలో ప్రమాదాల నివారణకు కృషి

కార్మికమంత్రుల సమావేశం

కొన్నిచర్యల్ని సూచించవచ్చునని నందా

రాయపూర్, అక్టోబరు 21

త్వరలో న్యూఢిల్లీలో జరగనున్న రాష్ట్ర కార్మికమంత్రుల సమావేశం ఉక్కుఫ్యాక్టరీలలో ప్రమాదకర ప్రాంతాలలో పనిచేసే కార్మికుల రక్షణకు కొన్ని చర్యల్ని సూచించగలదన్నారు.

పారిశ్రామిక సంస్థలలో వివిధమైన ప్రమాదాలూ లేకుండా చూడడానికి తగుచర్యల్ని కేంద్రప్రభుత్వం గ్రహించుటందని ఆయనన్నారు.

ఒక ఫ్యాక్టరీలో ఒక కార్మికుడు చనిపోతే కేవలం ఒకమనిషి చనిపోయినట్లు మాత్రమే ప్రభుత్వం పరిగణించదనీ, ఒకజాతి నిర్మాణము కోల్పోయినట్లు భావిస్తుందనీ ఆయనన్నారు.

బండారు నాయకే హంతకుని విచారణ

అనారోగ్య కారణంగా

అక్టోబర్ 28 కి వాయిదా

కొలంబో, అక్టోబర్ 21

సింహళ భూతపూర్వ ప్రధాని బండారునాయకే హత్య సందర్భంగా అరెస్టుచేయబడిఉన్న బౌద్ధభిక్షువు సోమరామ నిన్న ఉదయం కోర్టుకు హాజరైనారు అయితే ఆతనింకా కోర్టుకు హాజరవడానికి తగిన ఆరోగ్యాన్ని పొందలేదని పోలీసులు పెట్టుకొన్న దరఖాస్తుపై అక్టోబర్ 28 కి విచారణ వాయిదా పడింది.

గత సెప్టెంబర్ 25 న బండారునాయకే హత్య చేయబడినప్పుడు సోమ రామను పోలీసులు అరెస్టు చేశారు- అసలు అక్టోబర్ 6 వ తేదినే అతనిని కోర్టులో హాజరు పరచవలసి ఉంది. కాని అతనికి చాల దెబ్బలు తగిలి ఉన్నందున కోర్టుకు హాజరయ్యే స్థితిలో లేడు.

ఈ హత్యానేరంలో అనుమానించబడి అరెస్టు చేయబడిన మరితగామ బుద్ధరక్షిత మరో యిద్దరి విషయంలో కూడా విచారణ అక్టోబర్ 28 కి వాయిదా వేయబడింది.

.....

టోక్యోలో మురార్జీ

నౌకా నిర్మాణ పరిశ్రమ

మిషనరీ ప్రదర్శన సందర్శనం

టోక్యో, అక్టో 21

భారత ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నిన్న ఇనికాశాజిమాషిప్ యార్డ్‌ను సందర్శించారు. నౌకా నిర్మాణ లో జపాన్ కెల్లా యిదేపెద్ద సంస్థ. అందులో నిర్మాణంలో ఉన్న 20,000 టన్నుల యుద్ధ నౌకను ఆయన చూశారు-

జపాన్ మిషనరీ ప్రదర్శన కేంద్రాన్ని కూడ శ్రీ దేశాయ్ సందర్శించారు- ఆ తరువాత టోక్యోకు 30 మైళ్ల దూరంలోగల కమకూర సముద్రతీరాన్ని చూశారు.

సికింద్రాబాదు చవుకధరల దుకాణాల ఆదాయవ్యయాలు

సికింద్రాబాద్, అక్టోబర్ 21

సికింద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ ఆర్థ్యర్యాన ఆగస్టు 8వ తేదీ నుండి నిర్వహించబడుతున్న 14 చౌకధరల దుకాణాలవల్ల రు. 1295917లు ఖర్చు అవుతుంది, వాటివల్ల ఆదాయం రు. 1299917 ఉండగలదని అంచనా వేశారు. అక్టోబరు 27న సమావేశమై కార్పొరేషన్ సప్లిమెంటరీ బడ్జెటు అంచనాలు ఆమోదించేప్పుడు యీ విషయాన్నికూడా చర్చిస్తుంది.

గజ్వేలు తాలూకాలో నల్గురు కమ్యూనిస్టు ప్రముఖుల రాజీనామా

ముగ్గురు పంచాయత్ కమిటీల అధ్యక్షులు, ఒక తూపుర్ కార్యకర్త

గజ్వేలు, అక్టో 20

గజ్వేలు తాలూకాలోని మూడు పంచాయత్ కమిటీలకు ఎన్నికైన ముగ్గురు కమ్యూనిస్టు అధ్యక్షులు, తూపుర్ సర్కిల్ పార్టీ కార్యకర్త ఒకరు కమ్యూనిస్టుపార్టీకి రాజీనామా లిచ్చి కాంగ్రెసులో చేరినట్లు శ్రీ వెంకటనరసింహారావు [ఎం. ఎల్. సి- గజ్వేలు టి-సి-సి- అధ్యక్షుడు] ప్రకటిస్తున్నారు-

రాజీనామా లిచ్చినవారు:

దానయ్య [లింగారెడ్డి పల్లి], ప్రకాశ్ [వెంకటాయపల్లి], రాజా గౌడ్ [బ్రాహ్మణపల్లి], పొన్నాల పుల్లారెడ్డి [తూపుర్ సర్కిల్].

వీరంతా ఒక సంయుక్త ప్రకటన చేస్తూ గజ్వేలు తాలూకా కమ్యూనిస్టు నాయకత్వం కార్మికవర్గానికి హానికరమైన విధానాల్లో నడుస్తున్నట్లు అన్నారు- జరుగనున్న పంచాయత్ సమితి అధ్యక్ష ఎన్నికలలో పంచాయత్ కమిటీల అధ్యక్షులంతా తమ పట్లను పర్గల్ కమిటీ అధ్యక్షుడగు శ్రీ ఆర్- సత్యనారాయణకు [కాం] వేయవలసిందిగా కూడా వీరు కోరారు.

తెనాలి తాలూకాలో లఘుపరిశ్రమలపాపన

హైదరాబాద్, అక్టో 20

తెనాలి తాలూకాలో ఒక లఘు పరిశ్రమను దేనినయినా ప్రారంభించడానికిగల అవకాశాల్ని గురించి గుంటూరు జిల్లారైస్ మిల్లర్లసంఘం మాజీ కార్యదర్శి శ్రీ కె- రోశయ్య నిన్న లఘుపరిశ్రమల మంత్రి శ్రీ అనగాని భగవంతరావును కలిసి చర్చించారు- ప్రభుత్వంనుండి పాంకేతిక, ఆర్థికసహాయం లభించ గలదని మంత్రి హామీ ఇచ్చారు-

యిబెట్ తీర్మానానికి మూడింట రెండువంతుల బలం

సమితిలో లభిస్తుందని ఐరిష్ ప్రతినిధివర్గం ఆశాభావం

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 21

ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో టిబెట్ సమస్యపై చర్చ సందర్భంగా భారత దేశాన్ని ఆఫ్రికు మాట్లాడేట్లు నిర్ణయించారు.

టిబెట్ ప్రజల ప్రాథమికస్వాతంత్ర్యాలు గౌరవించబడాలని కోరుతూ ప్రతిపాదింపబడిన తీర్మానంపై సమితిజనరల్ అసెంబ్లీ నిన్న చర్చ ప్రారంభించింది.

ఈతీర్మానాన్ని ఐర్లాండ్ మలయా దేశాలు ప్రతిపాదించాయి. టిబెట్ సమస్యను ఎజెండాలోచేర్చేవిషయమై సోవియటు యూనియన్ మరికొన్ని తటస్థరాజ్యాలు వ్యతిరేకించినా 82 దేశాలకు సభ్యత్వంగల ఈప్రపంచసంస్థలో చర్చకు అవకాశం లభించింది

టిబెట్ తీర్మాన ప్రతిపాదక దేశాల్లో ఒకటైన ఐర్లండ్ చర్చకు జవాబిస్తుంది- నిన్న ఆఖరు వక్త జేమ్స్ ప్లింసాల్ [ఆస్ట్రేలియా] మాట్లాడుతూ తన ప్రతినిధివర్గం తీర్మానాన్ని బలపరుస్తుందని చెప్పాడు. రెండు రోజుల్లో టిబెట్ చర్చ ముగుస్తుందనుకుంటున్నారు. నేడు సాగే చర్చలో చైనా, బ్రిటన్‌లతో పాటు 16 దేశాలు పాల్గొంటాయి. ఐరిష్ - మలయా ప్రతిపాదనను మరింత దృఢ పరచాలని గాని, సడలించాలనిగాని చేయబడిన సూచనలన్నీ నిరాకరిస్తూ ఐరిష్ విదేశాంగ మంత్రి గత రాత్రి మాట్లాడినప్పుడు తీర్మానానికి అసెంబ్లీలో మూడింట రెండువంతుల మెజార్టీ రాగలదని భావించాడు.

నిన్న అమెరికా ప్రతినిధి హెన్రీ కాబట్ లాడ్జి తీర్మానాన్ని బలపరుస్తూ మాట్లాడాడు- ఆతని ఉపన్యాసము చాల ఆమోఘమైన వాటిలో ఒకటి అని నిన్న ప్రతినిధివర్గాలన్నీ భావించాయి. లాడ్జ్ మాట్లాడుతూ "టిబెట్లు పోరాడడాని ఆత్మ త్యాగము చేయడానికి భీతిల్లినప్పుడు మనము నిజాన్ని బట్టబయలు చేయడానికి భీతిల్లరాదు" అన్నాడు.

బెల్జియం, ఫ్రాన్స్ దేశాల ప్రతినిధులు చైనాచర్యల్ని నిరసిస్తూ తాము ఓటింగ్ లో మా తిరస్కారాన్నిబహిరంగపరుస్తామన్నారు.

శాంతియుత పరిష్కారానికై దలైలామాతో సమాలోచనలు ప్రారంభించాల్సిందిగా చైనా విదేశాంగ శాఖకు ఐర్లాండ్ విదేశాంగమంత్రి కావించిన విజ్ఞప్తిని రష్యా ప్రతినిధివర్గం నిర్లక్ష్యపరుస్తూ మాట్లాడింది- పాశ్చాత్యదేశాలతో సంబంధాలను బాగు పరుచుకోవాలని రష్యా ప్రయత్నిస్తున్న తరుణములో చైనా చర్యలు రష్యాను ఇరుకున పెట్టాయన్న భావంతో ఐరిష్ ప్రతినిధివర్గం ఆ సూచన కావించినట్లు తెలియబరచ బడింది.

.....

ప్రాచీన సమాజ రీతుల్ని అవగాహన చేసుకోవాలి

హైదరాబాదు సాయంకళాశాల తెలుగు సారస్వత సమితి ప్రారంభోత్సవములో మంత్రి అనగాని ప్రస్తావన

హైదరాబాద్, అక్టోబరు 21

నిజాం కళాశాల సాలార్ జంగ్ హాలులో లఘు పరిశ్రమలమంత్రి శ్రీ అనగాని భగవంతరావు, అధ్యక్షతన, హైదరాబాదు సాయంకళాశాల విద్యార్థుల తెలుగు సారస్వత సమితి ప్రారంభోత్సవము 19 వతేదీన జరుపబడినది. సమితి అధ్యక్షులు శ్రీ కె. నరసింహారావు స్వాగతోపన్యాసము ఇచ్చారు.

తరువాత శ్రీ భగవంతరావు తమ ఉపన్యాసమునందు "వాఙ్మయంలో కృషి చేసినవారికి, క్రమంగా వివిధ కాలాలలో వృద్ధిజెందిన తెలుగు పారస్వత ప్రగతి బోధపడుతుందనీ, తెలుగు సారస్వతం నన్నయ భారతాంధ్రీకరణకు పూనుకొనకముందే తప్పనిసరిగా కొంత వృద్ధిజెంది యుండవలయుననీ, నేడు వాఙ్మయంచదివే వ్యక్తి సారస్వతంపై అభిరుచి కలవర్చే ప్రతి రచయితా, ఆరోజుల్లో (పూర్వయుగాలలో) సారస్వతం ప్రజాసామాన్యపు ఏయేరమస్యలపై కేంద్రీకరించినది, అప్పుడప్పుడు ఏ రకపు సమాజాన్ని సృష్టించడానికి కృషిజరిగినది, ఏకర్తవ్యంతో ఆరంభించబడి ఏభవిష్యత్ ప్రతిశాలను ఆశించినది గమనించాల్సిన అవసరం చాలా ఉందని వేటి మన తన సారస్వత సమితుల విధి, కర్తవ్యం ఆరోజుల్లో వృద్ధిజెంది సాహిత్యాకాశములో తారస్థాయినందుకున్న కవిత్వం నేడు తిరోగమనాన్ని ఎందుకు పొందిందో ఆలోచించి తగుచర్యలు గైకొనాలని" అన్నారు.

పరమూడవ శతాబ్దిలోనే తెలుగు కవిత్వం, సంస్కృత కావ్యములకు వివిధంగానూ తీసిపోకుండా ప్రతిభావంతంగా మనగలిగిందని తమ ఉపన్యాసం ప్రారంభిస్తూ డా॥ దివాకరుల వెంకటావధాని నుడివారు.

శ్రీకృష్ణదేవరాయల కాలంలో- ఆంధ్ర సరస్వతి స్వర్ణయుగాన్ని కల్పించినదనీ, అత్యులతో ముగియ అంతమైన మన తెలుగుభాష పాశ్చాత్య భాషల్లో ఇటలీ భాషవలెనే కమ్మదనంలో వైశిష్ట్యాన్ని తెచ్చుకొన్నదనీ, పోతన భాగవతం కానీ త్యాగరాజు కీర్తనలు కాని అతర రమ్యత కుదాహరణలనీ ఇది జీవద్భాషయనీ, ప్రతి నిత్యమూ మారుతూంటుందనీ, ఒక యాభై సంవత్సరాల కాలంగానీ పంద సంవత్సరాల కాలము కానీ తీసికొని పరిశీలిస్తే వ్యాకరణంలో పదజాలాన్నంలో దిన దినాభివృద్ధిజెందిన ఈభాష ప్రగతి గమనించవచ్చునని మనవాదతంత్రులు వివిధ స్వరాలలో తీరి అతరాలనుఉచ్చరించడానికి అలవాటు పడినందున ఏవరాన్నైనా, ఎంత కష్టమైన ఉచ్చారణ ప్రేమ సులువుగా ప్రాయడానికి వీలుందనీ ఆయన వ్యాఖ్యానించారు. తరువాత కొన్ని నిమిషాలు ఇరువురు విద్యార్థుల వినోద ప్రదర్శనానంతరం సమితి కార్యదర్శి పి. లక్ష్మీనరసయ్య కృతజ్ఞతలర్పించారు.

ఫిల్మ్ మార్కెట్ మాంటి గోసు

లండన్, అక్టోబరు 21

ఐరోపాలోని మాజీ డిప్యూటీ సుప్రీం కమాండర్ ఫీల్డు మార్షల్ కిర్కాంటుమాంటీ గోమరీ వచ్చేఐనవరిలో తాను భారత ప్రధాని నెహ్రూ ఆతిథిగా ఢిల్లీ వెళ్తానని ప్రకటించాడు లండన్‌లో ఆదివారం ఇవరి తన బిడ్డలు రేడు తాడు-

తిరిగి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

సింహళ ప్రభుత్వపక్ష పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని దహనాయకే హెచ్చరిక

కొలంబో, అక్టో 21

పార్లమెంటులో ప్రభుత్వ పక్షానికి మెజార్టీ తగ్గిపోయినందున పార్టీ తిరిగి ఎన్నికలకు సిద్ధపడవలసిన సమయం రావచ్చునని ప్రభుత్వ (మిశ్రమ) పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని శ్రీ విజయానంద దహనాయకే హెచ్చరిక చేశారు.

సంయుక్త ప్రతిపక్షం నోటీసు యిచ్చిన అవిశ్వాస తీర్మానంపై పార్లమెంటులో నవంబర్ 11న గాని అంతకుముందేగాని చర్చ జరుగుతుందని ఆయన పార్టీకి చెప్పారు-

ప్రభుత్వం పడిపోతే తిరిగి ఎన్నికలు జరగడమే మార్గమనీ శాసనంకు చెలుదియనని ఆయనన్నారు.

శ్రీమతి విమలా విజయవర్ధనేను మంత్రివర్గం నుండి తొలగించడంతో, ఆమె పార్టీకి రాజీనామా యివ్వడం వలన ప్రభుత్వ పార్టీ బలం 49. ప్రతిపక్షాలబలం 47 అయింది-

బండారునాయకే హత్య విచారణ విషయమై న్యాయం జరుగుతుందనీ, అందుకవసరమైన చర్యలన్నీ గైకొనబడుతాయనీ ఆయన పార్టీ సమావేశంలో చెప్పారట-

దేశంలో వైజ్ఞానిక విప్లవం ప్రారంభమైంది

ఇది ఐరోపాలో చిరకాలంగా జరుగుతున్న విప్లవాలకంటె గొప్పదని హుమయూన్ కబీర్

అణ్ణామలైనగర్, అక్టోబర్ 21

కేంద్ర శాస్త్రీయ పరిశోధనాశాఖల మంత్రి ప్రొ॥ హుమయూన్ కబీర్ నేడిక్కడ అణ్ణామలై విశ్వవిద్యాలయానికి స్నాతకోపన్యాసమిస్తూ భారత దేశములో కొత్తవైజ్ఞానిక విప్లవం ప్రారంభమౌతున్నదన్నారు. ఈ విప్లవం గత మూడు శతాబ్దాలలోనూ ఐరోపాలో జరిగిన విప్లవాలకంటె పెద్దదని చెప్పారు-

ప్రొ॥ కబీర్‌కు యీ విశ్వవిద్యాలయం యీ సందర్భంలో గౌరవ డాక్టరేటు బిరుదు నిచ్చినది- ఎదో ఆశించడం, పాహసించి పనిచేయడం యువకుల లక్షణమని శ్రీ కబీర్ అన్నారు. భారతదేశం అభివృద్ధి పథంలో ఉండగా యువకులు డిగ్రీలు తీసుకొని దేశంయిందకు వస్తున్నారు గనుక వారు అ విధంగా ఆశించడం, సాహసించడం సమంజసమని ఆయనన్నారు.

మనకు వివేకం, దూరదృష్టి లేకపోతే దెబ్బతింటాం, అభివృద్ధి పథంలో వెనుకబడి పోతాం-

నూతన శకంలో నిరక్షరాస్యత, అనారోగ్యం, దారిద్ర్యం నిర్మూలించబడాలి.

దేశంలో వేలాది సంవత్సరాలుగా మారకుండా ఉన్న భారతీయ జీవన వ్యవస్థను రెండువందల సంవత్సరాల ఐరోపా ప్రభావం మార్చివేసిందని ఆయనన్నారు. పశ్చిమదేశాల శాస్త్ర విజ్ఞానం, పెక్నాలజీలను నిరోధించలేమని ఆయనన్నారు. —...

ఏప్రిల్ -జూన్ కాలంలో

కొత్త కంపెనీల సంఖ్య పెరుగుదల

కొత్తఢిల్లీ, అక్టోబర్ 21

ఈ సంవత్సరం ఏప్రిల్ నుంచి జూన్ ఆఖరులోగా 334 కొత్త కంపెనీలు నమోదు అయాయి. వాటిఅధికారం పొందిన మూల ధనం రూపాయలు 34.08 కోట్లు. అందులో 92వ ప్రయివేటు కంపెనీలు, వాటి మూల ధనం రూ. 31 36 కోట్లు. 14 పబ్లిక్ కంపెనీలు- వాటి మూలధనం రూపాయలు 2 72 కోట్లు- 1957లో అదే కాలంలో నమోదైన కొత్త కంపెనీలు 253, 1958 లో 245. ఆ నవరి నుంచి మార్చివరకూ 306 కొత్త కంపెనీలు నమోదయినాయి కొత్త కంపెనీలు 334 లోను దక్షిణ ప్రాంతానికి చెందినవి 85. వాటిఅధికారం పొందిన మూలధనం మొత్తం రూపాయలు 2 13 కోట్లు వాటిలో 68 కంపెనీలు మద్రాసు రాష్ట్రానికి చెందినవి- ఈ 334 కంపనీలలో ఒకకోటి రూపాయలు అంతకుమించి అధికారం పొందిన మూలధనం గల పద్దకంపనీలు మూడు- ఆ మూడింటిలోనూ రెండు ప్రభుత్వకంపనీలు- ఆ రెండింటి అధికారం పొందిన మూలధనం రూపాయలు 17 కోట్లు-

ఎన్నిసార్లు విమర్శించినా పరీక్షల పద్ధతి మారలేదు

డా॥ జాకిర్ హుస్సేన్ విచారం

పాట్నా, అక్టోబరు 21

కోర్టులో తీర్పు ఇచ్చేవాటి ఆదరోశనాత్మక వాతావరణ పరిస్థితికి చందినకొన్ని లక్షణాలన్నా పదులుకొని, పరీక్షలు అనేవి విద్యారంగంలో సహాయకారులుగా ప్రయోజనకరులుగా మారేందుకు ఏదైనా ఒక పద్ధతిని కనుగొనవలసిందిగా బిహార్ గవర్నర్ డా॥ జాకిర్ హుస్సేన్ కోరారు-

దేశంలోని విద్యావిషయక కార్యక్రమాల్లోని ఏదృక్పథంగాని పరీక్షల పద్ధతిని అభిమానించడం లేదు. ఎన్నో కమీషన్లు ఏర్పాటై ఒకటి వెంట ఒకటి ఎంతో పరిశ్రమకంగా పరీక్షల పద్ధతిని విమర్శించాయి- నివేదికవెంట నివేదిక వచ్చినకొద్దీ ఆ సంస్కరణల్ని సూచించాయి- కాని పరీక్షా మార్పు రాలేదు అని డా॥ హు

రేడియో కార్యక్రమం

హైదరాబాద్-ఎ
405.4 మీ (740 కిలోసై)
శుక్రవారం, అక్టోబర్ 28

ఉ॥ 6-30 సుప్రభాత [రి], 6-35 కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా. 7-15 ఎస్.పి. సత్యనారాయణ 7-40 గాంధీ చర్చ 8-00 అం-వా. 8-15 హిం-వా. 8-30 ఉమాశశి బాలేరావ్ భజన్ 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, [విజయవాడ నుండి రిలే] 1-00 స్త్రీలకు [హిందీ] 1-30 ఉమాశశి బాలేరావ్. భజన్ 1-50 తె-వా. 2-00 పిల్లల విద్యాంసుడు 2-10 ఉ-వా. 2-20 మాధ్యమిక పాఠశాలలకు [ఉర్దూ] 2-50 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి-

3-45 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు [ఉర్దూ] 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ఉర్దూలో మాగజైన్ కార్యక్రమము 6-45 సుగమ్‌సంగీత్ (ఎ-రి). 7-00 తె-వా, 7-15 గాంధీ చర్చ 7-30 కర్ణాటక సంగీత కచేరీ [మద్రాసు నుండి రిలే] 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 వినురవేమ నాటక రచన: రామమూర్తి "రేణు" 9 45 ఆర్.డి. హోనావర్ 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాదు-బి
42.02 మీ [7140 కిలోసై]
ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.
80.86 మీ [9720 కిలోసై]
మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 1-00 వి. అలమేలు 1-30 హైదరాబాద్ ఎ వలె 2-10 వీణ 2-20 ఎస్. పి, సత్యనారాయణ 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైదరాబాదు ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.

60.14 మీ [4988 కిలోసై]
సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాదు ఎ వలె, 9-00 అం-వా, 9-15 భక్తి మకరంద్ (ఎ రి), 9-30 హైదరాబాదు ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ
B57 1 మీటర్లు [840 కిలోసై]
ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు 6-35 వాద్య సంగీతము, 6-40 భక్తి రంజని [హైదరాబాదు నుండి రిలే] 7-00 తె-వా, 7-15 ఎస్. పి. సత్యనారాయణ [హైదరాబాద్ నుండి రిలే] 7-40 గాంధీచర్చ [హైదరాబాదు నుండి రిలే] 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, ఏమిటి సమాచారము? రికార్డులు, అడగండి చెప్తాము 1 00 కోటిపల్లి ప్రకాశరావు: వయొలిన్ 1-30 ఆకాశవాణి రికార్డులు 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3-30 కోరిన కోరిన పాటలు [రి], 3-45 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు, వీటికథవిన్నారా-ఉప్పు ప్రసంగము, హిందీపాఠము, పాఠశాల నుండి వచ్చిన వార్తలు 4-15 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6 15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె.వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము, విశేషాలేమిటి? [ప్రాజెక్టు కథ 7-30 సంగీత కచేరీ (మద్రాస్ నుండి రిలే) 8-30 యువో దినోత్సవ సంగం [ఆంగ్లం] 9-00 అం.వా. 9-15 మృదంగముపై లయవిన్యాసం, పాలఘాట్ టి.ఎస్. మణిఅయ్యర్ [ఎ-రి], 9-30 "వినురవేమ" నాటిక [హైదరాబాద్ నుండిరిలే] 9-45 కోటపల్లి ప్రకాశరావు: వయొలిన్ 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి

కడ్తాల గ్రామములో ఆటస్థలం దురాక్రమణ?

కడ్తాల, అక్టో 21

కల్వకుర్తి తాలూకా కడ్తాల గ్రామంలో 1953 లో బాలుర ఆటస్థలముకై హృదయ పూర్వకముగా చట్టబద్ధముగా యిచ్చిన 1500 చ॥ గజముల భూమిని ఆదాత తిరిగి యీనెల 10వ తేదీన తమవశం చేసుకొన్నారని తెలుస్తున్నది. ఆమన్‌గల్ బ్లాక్ డెవలప్ మెంటువారు బాలురకు ఆటలకై ఊయలలూ, జారుడుబండ పైస్థలములో ఫిట్ చేయించగా వాటన్నిటిని తొలగించి ఆ స్థలాన్ని వాగలితోదున్ని వేసినారట. [ఒ-వి]

వచ్చే అయిదేళ్ళలో రెండుకోట్లమంది బాలలకు విద్యాసౌకర్యాలు

అఖిలభారత ప్రాథమిక విద్యాసంస్థలో శ్రీ సయ్యిద్దీన్ ప్రస్తావన

న్యూఢిల్లీ, అక్టోబర్ 21

ఆధునిక ప్రజాస్వామికయుగంలో సరియైన నాగరకతను రూపొందించుకోవడంలో అక్షరాస్యతకు అత్యధిక ప్రాముఖ్యం వుందని కేంద్ర విద్యామంత్రిత్వశాఖ కార్యదర్శి, శ్రీ కె వి సయ్యిద్దీన్ యిక్కడ అఖిల భారత ప్రాథమిక విద్యాసంస్థ తృతీయ సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ వక్కాణించారు.

వచ్చే అయిదేళ్ళలోగా అదనంగా రెండు కోట్లమంది బాలలకు విద్యా సౌకర్యాలు కల్పించడం మన తక్షణ లక్ష్యం అన్నారు శ్రీ సయ్యిద్దీన్.

అవసరమైనంతమంది ఉపాధ్యాయులను సమకూర్చి, అని హంగులూ వున్న పాఠశాలలను యేర్పరచడం ద్వారా తృతీయ ప్రణాళికా కాలంలో యీలక్ష్య సాధనకు అపూర్వ కృషి సాగాలని, రాష్ట్రాలే ముఖ్యంగా, యీకృషిలో ప్రధాన పాత్రవహించాలని శ్రీ సయ్యిద్దీన్ ఉద్బోధించారు.

బాలికలనూ, స్త్రీఅధ్యాపకులనూ స్కాలర్‌షిప్పులూ, బహుమతులూ యివ్వడంద్వారానూ, పుస్తకాలకూ, బట్టలకూ భత్యమివ్వడంద్వారానూ, మధ్యాహ్నం భోజనవసతినీ, రవాణా సౌకర్యాలనూ కల్పించడంద్వారానూ ప్రోత్సహించే నిమిత్తం తృతీయ ప్రణాళికలో దాదాపు రూ. 50 కోట్లు వెచ్చించాలని తలపెట్టబడిందనికూడా ఆయన వెల్లడించారు.

బ్రిటిష్ ప్రధానితో అడినాయర్ చర్చలు

నవంబర్ 17న లండన్ ప్రయాణం

బోలెగ్ని, అక్టోబర్ 21

పశ్చిమజర్మనీ ఛాన్సలర్ డా॥ అడినాయర్ తాను నవంబర్ 17న లండన్ వెళ్ళి 19వరకూ బ్రిటిషు ప్రధాని మాక్మిలన్‌తో చర్చలు జరుపుతానన్నారు.

ఆరవరేడియో సంగీత సమ్మేళనం

రాష్ట్రపతిచే 24 న ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, అక్టోబరు 21

ఆకాశవాణి ఆరవ రేడియో సంగీత సమ్మేళనానికి యీ నెల 24 వ తేదీన స్థానిక ఆకాశవాణి భవనంలో రాష్ట్రపతి ప్రారంభోత్సవం చేస్తారు. ఈ సమ్మేళనం సందర్భంలో ఏర్పాటు చేసిన హిందూస్థానీ, కర్ణాటక నాటక పోటీలలో నెగ్గినవారికి రాష్ట్రపతి బహుమతులు ఇస్తారు. సంగీత పోటీలలో నెగ్గినవారు ఆరోజున సంగీత కచ్చేరీ చేస్తారు. ఆ కచ్చేరీని మరునాడు రాత్రి 9-30 గంటలకు ఆకాశవాణి అన్ని కేంద్రాలూ రిలే చేస్తాయి

సంగీతసమ్మేళనం యీసంవత్సరం నాలుగు వేరువేరు కేంద్రాలలో-ఢిల్లీ బొంబాయి, కలకత్తా, మద్రాసులలో జరుగుతుంది. హిందూస్థానీ సంగీత కచ్చేరీలు ఢిల్లీ, బొంబాయి, కలకత్తా కేంద్రాలలోనూ, కర్ణాటక సంగీత కచ్చేరీలు మద్రాసు కేంద్రంలోనూ ఆహూతుల సమక్షంలో జర్గుతాయి. ఆయా ప్రాంతాలలోని రేడియో కేంద్రాలు వాటిని రిలే చేస్తాయి

అక్టోబరు 25, 27, 29, 31 తేదీలలో ఢిల్లీలో జరుగనున్న సమ్మేళనం కచ్చేరీలలో 28 మంది ప్రముఖ సంగీత విద్వాంసులూ, 100 మంది పక్కవాద్య విద్వాంసులూ పాల్గొంటారు. ఢిల్లీలో యీ కచ్చేరీలు సప్రూ భవనంలో జరుగుతాయి. కలకత్తాలో అక్టోబరు 25 న, బొంబాయిలో అక్టోబరు 28, 30 తేదీలలోనూ కచ్చేరీలు జరుగుతాయి-

ఢిల్లీలో జరిగే కచ్చేరీలలో పాల్గొనే విద్వాంసులలో యీ కింది వారు కూడా వున్నారు. సిద్ధేశ్వరీ దేవి గాత్రం హీరాబాయి బరోడ్కర్, పరవ్వతీ రేవ్ గాత్రం: వి. యస్ పట్వర్ధన్ గాత్రం, కల్యాణి రామ్ నిశార్, డాగర్ సోదరుల గాత్రము, పన్నాలాల్ ఘోష్ వేణువు, నిస్సార్ హుస్సేన్ ఖాన్ గాత్రం, బిస్మిల్లాఖాన్ ఆయన బృందం షహనాయ్, బసవరాజ్ రాజగురు గాత్రం, నిఖిల్ సిద్ధిఖి నిశార్, బడే గులాం అలీ ఖాన్ గాత్రం.

అక్టోబరు 25 ఉదయం 9-30 నుంచి మధ్యాహ్నం 12-30 వరకూ బుధ, గురు వారాలలో రాత్రి 9.30 గంటలకూ, అక్టోబరు 31 న ఉదయం సాయంత్రం కచ్చేరీలు జరుగుతాయి

బొంబాయిలో జరిగే కచ్చేరీలలో యీ కింది ప్రముఖులు పాల్గొంటారు- హిరణ్మయి పండిట్ గాత్రం, చిన్నిశుక్లా హారే గాత్రం, నందలాల్ గోస్వరోద్, విలాయత్‌హుస్సేన్ ఖాన్ గాత్రం, విజయరాఘవరావు వేణువు, ప్రసూన్ బెనర్జీ గాత్రం, గంగుబాయ్ హాంగర్ గాత్రం, రామ్ మరాఠీ గాత్రం అలీ అక్బర్ ఖాన్ సరోద్. కలకత్తాలో జరిగే కచ్చేరీలలో యీ కింది ప్రముఖులు పాల్గొంటారు. బి. డి. వాడికర్ గాత్రం రాయన్ ఖాన్ నిశార్, పద్మావతి గోఖేల్ గాత్రము గోపాల్ కృష్ణన్ విచిత్ర వీణ, నారాయణరావు వ్యాస్ గాత్రం.

కర్ణాటక సంగీతసమ్మేళనం మద్రాసులో అక్టోబరు 25 న ప్రారంభమవుతుంది ఒకవారం రోజులపాటు జరిగే యీ సమ్మేళనంలో యీ కింది ప్రముఖులు పాల్గొంటారు. అత్తూర్ సోదరులు గాత్రం. ద్వారం వెంకటస్వామి నాయుడు వయొలిన్, డి. కె. పట్టమ్మాళ్ గాత్రం, మధురమణి అయ్యర్ గాత్రం, వి ఎస్. స్వామినాథ వీణ్ణె వేణువు, యస్. బాలచందర్ వీణ, యం- ఎల్. వసంతకుమారి గాత్రం, రాగం, తానం, పల్లవి, రామ్నాడ్ కృష్ణన్ అంబలపూజ సోదరులు నాగస్వరం, ఆకాశవాణి వాద్య గోష్ఠి, పాలఘాట్ కె వి. నారాయణస్వామి గాత్రం, తిరువాయూరు డి. అన్నాస్వామి కథాకాలక్షేపం, బాలమురళీ కృష్ణ గాత్రం.

గవర్నర్ ముందెన్నడూ చూడనంతటి విషాదం

పశ్చిమబెంగాల్ వరదల పరిస్థితిపై కుమారి పద్మజా వివరణ

కలకత్తా, అక్టోబర్ 21

పశ్చిమ బెంగాల్‌లోని వరద ప్రాంతాలలోని పరిస్థితి విషమంగా ఉందనీ, మానవులు అంతగా బాధలు పడుతున్న సంఘటనను కానింతకు ముందెన్నడూ చూడలేదని గవర్నర్ కుమారి పద్మజా నాయుడు అన్నారు.

వరదలు వచ్చిన జిల్లాలలో పర్యటించి నిన్ననే కలకత్తాకు తిరిగి వచ్చిన కుమారి పద్మజా ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ చాలమంది స్త్రీపురుషులు, పిల్లలు రోజుల తరబడి చెట్లపై ఉన్నారని చెప్పారు.

వారికి ఆహారం, వసతి, గుడ్డలు, మందులు కావాలనీ, ప్రజలు ముందుకువచ్చి తగు సహాయం చేయాలనీ ఆమె విజ్ఞప్తి చేశారు.

ఇండియా- టిబెట్ విధానం పట్ల జయప్రకాశ్ జాలి

హజారీబాగ్, అక్టో 21

ఐక్య రాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో బర్మా-మలయా తీర్మానంపై [టిబెట్ సమస్య] ఇండియా తటస్థముగా ఉండాలని నిర్ణయించుకోడం మరో పొరబాటని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ అన్నారు- ఈ పొరబాటు ఫలితం ఆఫ్రేషియా రాజ్యాలపై తీవ్రంగా ఉండగలదని ఆయన అభిప్రాయపడ్డారు-

ఇండియా అనుసరించిన విధానం వల్ల చైనా దురాక్రమణ తత్వం బలపడగలదని శ్రీ జయప్రకాశ్ అన్నారు-

చిన్న ఆసియా రాజ్యం మలయా చైనాన్ని మెచ్చుకుంటూ ఆయన మానవతా హక్కులను మన్నించడానికి ఉద్దేశిస్తూ ప్రతిపాదింపబడిన ఒక సాధారణ తీర్మానాన్ని బలపరిచే ధైర్యంకూడా ఆసియాలోని గొప్ప దేశమైన ఇండియాకు లేక పోయినందుకు బాధగా ఉందన్నారు-

ఈ జాతీయతా యుగంలో ప్రతి దేశానికీవలె ఇండియాకు కూడా స్వయం నిర్ణయాధికారం ఉండాలన్నది నిరాకరించరాని విషయమంటూ జయప్రకాశ్ టిబెట్ పట్ల చైనా కావించిన దోపిడికి మనం పల్లెత్తు మాట అనలేకపోవడం నిజంగా పాపమే అన్నారు.

నెహ్రూ నేపాల్ ఉపప్రధాని సుబర్నా చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 21

నేపాల్ ఉపప్రధాని జనరల్ సుబర్నా షంషేర్ నిన్న ప్రధాని నెహ్రూను కలుసుకొని కొంతసేపు చర్చలు జరిపారు.

ఇండో- చైనా సరిహద్దు వివాదం కూడ చర్చకు వచ్చినట్లు తెలుస్తున్నది- అక్టోబర్ 16 న ఢిల్లీ వచ్చిన జనరల్ సుబర్నా నెహ్రూను కలుసుకోవడం యిది రెండోసారి.

ఆయన నేడు యిక్కడి నుండి బయలుదేరి ఖాట్మాండు వెళ్ళిపోయారు-

"ప్రజలతో నాయకుల లింకు"

"కొత్తరకం డిప్లమసీ"అని జార్జి ఎలెన్

న్యూయార్క్, అక్టోబర్ 21

ఈనాడొక కొత్తరకం అంతర్జాతీయ డిప్లమసీ వచ్చిందని అమెరికా సమాచార సంస్థ డైరెక్టర్, భారత దేశంలో అమెరికా మాజీ రాయబారి జార్జి ఎలెన్ అన్నాడు

వారందివాల్రికం అమెరికాపబ్లిక్ రిలేషన్సు సంఘం న్యూయార్కులో సమావేశానికై ముందుగా వ్రాసుకు వచ్చిన ఉపన్యాసంలో శ్రీ ఎలెన్ ఈ విషయం చెప్పాడు.

"ఇది నాయకులతో నాయకుల లింకూ కాదు ప్రజలతో ప్రజల లింకూ కాదు. ప్రజలతో నాయకుల లింకు" అని శ్రీ ఎలెన్ ఇటీవల సోవియటు రష్యాలో వైస్ ప్రెసిడెంటు నిక్సన్, అమెరికాలో సోవియటు ప్రధాని కృశ్చేవ్ పర్యటనలను ఉద్దేశించి అన్నారు

మైసూరు కాంగ్రెస్ విభాగాలలో ఐక్యత సాధన

బెంగ్లూరు, అక్టోబర్ 21

మైసూర్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి కార్యవర్గం రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేటివ్ మరియు సంస్థా విభాగాల మధ్య సాన్నిహిత్యాన్ని ఐక్యతను పెంపొందించేందుకై ఆరుగురు సభ్యులతోకూడిన ఉన్నతాధికార కమిటీని వేసినది- ఈ కమిటీ సభ్యులు హెచ్-కె- వీరన్నగౌడ్ పి-సి-సి- అధ్యక్షులు, బి- డి- జట్టి, ముఖ్యమంత్రి ఎస్- నిజలింగప్ప, ఎస్- చన్నయ్య, కె- హనుమంతయ్య, యు- ఎస్- మల్లయ్య ఎం-పి- (కన్వీనర్).

భూటానీయుల భారతదర్శన యాత్ర

న్యూఢిల్లీ, అక్టోబరు 21

భూటాన్‌లోని అన్ని జీవనరంగాలకూ చెందిన వందమంది భూటానీయుల దళం ఒకటి నెలరోజుల భారత దర్శన యాత్రకై రానున్నది- భారత ప్రభుత్వం వీరికి ఆహ్వానం పంపింది- నవంబరు 14కు యీదళం నినిగురి చేరుతుంది- వీరు అజంతా, ఎల్లోరా గుహలు, ఏరీపాల కేంద్రం, అటమిక్ రియాక్టరు, ఖడక్ వాసలా సైనిక అకాడమీ, హిందుస్థాన్ విమానాల కర్మాగారం, ఇండియన్ సైన్స్ ఇన్‌స్టిట్యూటు, హిందుస్థాన్ షిప్‌యార్డు, కాల్ చెక్ నూనెశుద్ధి కర్మాగారం మున్నగు ప్రాంతాలను రైల్వేబోర్డు ఏర్పరుస్తున్న ప్రత్యేక రైలులో తిరిగి దర్శిస్తారు-

స్త్రీ విద్యావ్యాప్తికి ధైర్యమైన విధానాలు

జాతీయ మండలి సమావేశంలో శ్రీమతి దేశముఖ్ అధ్యక్షోపన్యాసం

న్యూఢిల్లీ, అక్టోబర్ 21

బాలికలలో విద్యావ్యాప్తికోసం సాహసోపేతమైన మౌలిక విధానాన్ని అవలంబించడం అవసరమనీ, అదే విధంగా ఆడవారిని తప్పకుండా చదివించవలసిన ఆవశ్యకతనూ, గుర్తించి ప్రజలకు నచ్చచెప్పాలనీ, జాతీయ మహిళా విద్యామండలి అధ్యక్షురాలు, శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖు ఇటీవల యిక్కడ మండలి ప్రథమ సమావేశంలో అధ్యక్షోపన్యాసం చేస్తూ ఉద్ఘాటించారు-

స్త్రీ పురుషులలో వివక్షతనంతెల్పి. ఒక నూతన దృక్పథాన్ని సత్పవర్తన నూ వారికి అలవరించగలిగినదే విద్య అని కూడా శ్రీమతి దేశముఖు వక్కాణించారు-

ఇక బాలురికి చదువుచెప్పడంఅంటే కేవలం ఒక వ్యక్తిని మాత్రమే విద్యావంతుణ్ణి చేసినట్లవుతుంది- కాని ఒక బాలికను విద్యావంతురాల్ని చేస్తే ఒక కుటుంబానికి కుటుంబాన్నే విద్యాసంపన్నం చేసినట్లవుతుంది అనే ప్రవచనాన్ని యీ సందర్భంలో ఆమె గుర్తుకు తెచ్చారు- మన సమాజాన్ని ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా సాధించే కృషిలో విద్యా విధానాలు ప్రాధాన్యాన్ని గురించి ఆమె పేర్కొన్నారు-

కనీసం తృతీయ ప్రణాళికా ప్రారంభ దశలలో అయినా మహిళా విద్యావ్యాపక కృషిని కొనసాగించే బాధ్యతను కేంద్ర ప్రభుత్వం స్వీకరించడం అవసరమని సూచించారు-

వయోజన విద్య

స్త్రీ, పురుషుల మధ్య సమత్వాన్ని నెలకొల్పాలన్న రాజ్యాంగసూత్రాన్ని అమలు జరపడానికే గాక, స్త్రీలకు జీవనోపాయం చూపించడంకోసం కూడా వయోజన స్త్రీలకు చదువు చెప్పించవలసి వున్నదని శ్రీమతి దేశముఖు అన్నారు- దేశంలో చదువుకున్న స్త్రీల సంఖ్య నూటికి పన్నెండు స్వల్పవంతులు మాత్రమేనని సుశిక్షితులైన ఉపాధ్యాయులు లేకపోవడంచేతనే స్త్రీలు విద్యను నేర్వలేక పోతున్నారని ఆమె అన్నారు-

తృతీయ ప్రణాళికాంతానికి వివిధ కార్యక్రమాలను నిర్వహించగల స్త్రీలు ఎనిమిదిన్నర లక్షల మంది కావలసివస్తారని ప్లానింగు కమిషను అంచనా వేసింది. అయితే దేశంలో అన్ని ప్రాథమిక పాఠశాలలలోను స్త్రీలే ఉపాధ్యాయులుగా నియమించబడాలన్నట్టయితేనూ, పూర్వ ప్రాథమిక విద్యను గరపడానికి కావలసిన ఉపాధ్యాయుల సంఖ్యను కూడా కలుపుకున్నట్టయితేను, తృతీయ ప్రణాళికాంతానికి కావలసిన మహిళా కార్యకర్తల సంఖ్య 15 లక్షలకు పెరుగుతుంది- వయోజన స్త్రీలకు కూడా అవసరమైనంతగా సాధారణ విద్య గరపి, ఆతర్వాత కొంత ప్రత్యేక శిక్షణ యివ్వడం ద్వారానే ప్రణాళికకు కావలసిన మహిళాసిబ్బందిని సేకరించగలమని ఆమె అన్నారు-

బాలబాలికా విద్యావ్యాప్తికి మధ్యే ఎంతో తారతమ్యం కనిపిస్తోందని శ్రీమతి దేశముఖ్ అన్నారు- మహిళా విద్యను ప్రత్యేక సమస్యగా పరిగణించడం అవసరమనీ, ప్రథమ ప్రణాళికలో యీ విషయమై చేయబడిన కొద్దిపాటి సూచనలుకూడా అమలు జరగలేదనీ, రెండో ప్రణాళికలో ఇందులోనం ప్రత్యేక కృషి జరపడం అవసరమని ఉద్ఘాటించబడిందనీ, ఉపాధ్యాయుల కొరత బాలికా విద్యావ్యాప్తికి ముఖ్య అవరోధంగా ఉందనీ అన్నారు-

విద్యావ్యాప్తి కృషిలో స్వచ్ఛంద సంస్థలనుండి సరికొత్త విధానాలు కోరే పద్ధతి అంత మంచిదికాదనే అభిప్రాయాన్ని అధ్యక్షురాలు వ్యక్తంచేశారు-

తృతీయ ప్రణాళికాకాలంలో గ్రామీణ ప్రాంతాలలో పెట్టే ప్రాథమిక పాఠశాలలలో బాలికలను చేర్పించడమే ముఖ్యకర్తవ్యం అనీ, శాసనాలద్వారా నిర్బంధ చర్యలు తీసుకునేకంటే, విద్యార్థి వేతనాలు, అటెండెన్సు బహుమతులు, పుస్తకాలకు బట్టలకు అనువైనన్నులు మధ్యాహ్న భోజనం రాకపోక సౌకర్యాలు మొదలైనవి ఏర్పాటు చేయడంద్వారా స్త్రీ విద్యావ్యాప్తిని సామమార్గాన సర్వవిధాలా ప్రోత్సహించడం యుక్తమనీ శ్రీమతి దేశ్‌ముఖు సలహా ఇచ్చారు.

నిరశన దీక్షా విరమణ

హైదరాబాద్, అక్టో 21

లేబర్ డిపార్టుమెంటువారు మధ్యవర్తిత్వంవహించి పులకుయానియనుకు చెందని వ్యక్తిని నియోగిస్తూ ఉత్తర్వు నిచ్చినందుకు నిరసనగా 16 వ తేదీ నుండి నిరశనవ్రతం సాగిస్తున్న ఆస్బెస్టాస్ ఫ్యాక్టరీ ఉద్యోగి శ్రీ ఎ- కె. రామచంద్ర ఆ ఉత్తర్వు ఉపసంహరింపబడుతుందని హామీ ఇవ్వబడగా నిన్న తన దీక్ష విరమించారు-

బ్రిటిష్ పార్లమెంట్ కొత్తస్పీకర్‌గా ఫాస్టర్

లండన్, అక్టోబర్ 21

జనరల్ ఎన్నికల తరువాత కొలిసారిగా బ్రిటిష్ పార్లమెంటు నిన్న సమావేశమై పాతకన్సర్వేటివ్ ప్రతిత్వంలోని సొలిసిటర్-జనరల్ సర్ హారీ హైల్టన్ ఫాస్టర్‌ను కొత్తస్పీకర్ గా ఎన్నుకొన్నది

ఫాస్టర్‌ను స్పీకర్‌గా నిలపడానికి కార్మిక పక్షం తీర్మానించడంను తెలిపింది సర్ ఫ్రాంక్ సోస్కీస్ అయితే కార్మిక ఎం పి ను తాము స్పీకర్ గా అంగీకరిస్తామని ప్రతిత్వం ప్రకటించినది కానిఆయన అందుకుఅంగీకరించలేదు

ఒక్క కార్మిక ఎం- పి. మాత్రమే స్పీకర్ పదవికి అర్హుడనడం శోచనీయమనీ, స్పీకర్ పదవికి వివిధ పార్టీల వారిని ఎన్నుకోవాలనీ కార్మిక పక్షవాయకుడు గైట్‌స్కెల్ అన్నారు.

అయితే కార్మిక పక్షం స్పీకర్ పదవికి ఎవరినీ పోటీపెట్టలేదు

55 వ రోజు

మళ్ళీ చూచేయొడల అధికసంతోషము పొందెదరు.

అనుపమ చిత్రాల వారి

సంతాన్

శా॥ రాజేంద్రకుమార్, భానుమతి, కదం, నజీర్ హుస్సేన్, దేవిడ్, బాలనటి అశ్విని, కొత్త నటి రీటారాయ్-

జమ్‌ఖుడ్ మహల్

హైదరాబాద్

ఆటలు: 6-30 మరియు 9-30-

కవితా పిక్చర్స్ విడుదల.

(Trupix)

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి మళ్ళీ మన జీవితాన్ని సందమును. యోగ్యతను సంపాదించుకొనుటకు నేడే సుప్రసిద్ధ డాక్టరు చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. డాక్టరు గారు తమ 40 సంవత్సరాల దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకు జీవించడానికి ఇచ్చునుత్సాహాన్ని కలుగజేశారు. ఈ సువర్ణావకాశము వల్ల లాభం పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులనుగూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు: ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్

నాంపల్లిచమన్ పబ్లిక్ గార్డెన్ రోడ్

హైదరాబాద్.

గొప్ప వేలం అమ్మకం

1959 అక్టోబర్ 25 వ తేదీ ఉదయం 10-00 గం॥

అక్బర్ బజార్ జగదీశ్‌మందిర్ యెదుట సి మెంటు రోడ్ పై రెండంతస్తుల భవనం నెం 768-761/15-5. నల్లా, లైటు, షాబాద్ పరచిన నేలతో అన్ని సౌకర్యాలు గలది. విస్తీర్ణం 200 చ॥ గ॥

ది రీగల్ ఆక్షనీర్స్,

ఛత్తాబజార్, హైదరాబాద్.

ఫోన్: 4660.

మా గురించి మేమే గర్వపడుతున్నాము

నేడు బ్యాంకింగు ముఖ్యముగా పౌరుల ఉపయోగార్థమైనదిగా ఏర్పడినది. ఈ దిగ్విజయ సాధన స్నేహభావముతో చేయగల సహకారశేషలపై ఆధారపడియుండును.

మా ఖాతాదారులు పెద్ద పెద్ద ఉత్పత్తిదారులైనా సరే, ఎగుమతిదారులైనా సరే లేక చిన్న చిన్న మొత్తములు రూ 5/- లు సేవింగ్స్ బ్యాంకులో ఆదాచేసుకొనే వారైనా సరే తమ తమ వివిధ వ్యాపారాలకు స్నేహాదాదములతో కూడిన సేవ ప్రాతిపదికగా గల సంస్థ ఐ.ఒ.బి. అని తెలుసుకోగలిగారు. ఇది మా ప్రగతియని మేము నమ్ముచున్నాము.

ది ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్

సెంట్రల్ ఆఫీస్: మద్రాసు

యమ్. సి. ముత్తయ్య, చైర్మన్ — సి. ఏ. పొరికన్ను, జనరల్ మేనేజర్

ప సం దైన 14 వ సం యుక్త వారము.

రాజశ్రీ ప్రొడక్షన్స్

"శభాష్ రాముడు"

(తెలుగు)

అలంకార్ - సికింద్రాబాదు.

మార్కండేయ - వరంగల్.

Nima) రాజశ్రీ రిలీజ్.

8 వ వారము

చందమామ ఫిల్మ్స్ వారి

సిపాయి కూతురు తెలుగు

దర్శకత్వం: పి. చంగయ్య, బి. ఎ.

సంగీతం: ఎమ్. ఎస్. రాజు.

రీగల్ టాకీస్- హైద్రాబాద్.

శ్రీ ప్రభాత్- నిజామాబాద్.

—(పూర్ణ విడుదల)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పబ్లిక్ వర్క్స్ శాఖ.

చిట్ టెండర్ ప్రకటన

ఈ క్రింద పేర్కొనబడిన పనులకుగాను సమోరైన పబ్లిక్ వర్క్స్ శాఖ కంట్రాక్టర్ల నుంచి, ప్రసిద్ధ సంస్థల నుంచి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య.	పని పేరు	కంట్రాక్టు మొత్తము	కంట్రాక్టు స్వభావం.	టెండరుతో పాటు చలాను రూపంలో ఇవ్వవలసిన బయానా మొత్తం.	అమ్మకంపన్నుతో సహా టెండరు పత్రాల ఖరీదు	పని పూర్తి చేయవలసిన గడువు.
1.	2.	3.	4.	5.	6.	7.
1.	హైదరాబాదు మీర్ ఆలమ్ చెరువు వద్ద నిర్మించడానికి తలపెట్టబడిన జూలాజికల్ గార్డెన్ కొరకు 1 మరియు 8 వ నెంబరు ప్రవేశ గోడలను నిర్మించడం. గ్రూపు నెం. 1	1,09,300/--	పీస్ వర్క్ నెం. 2,	2731/-	10 . 50	8 నెలలు
2.	హైదరాబాదు మీర్ ఆలమ్ చెరువు వద్ద నిర్మించడానికి తలపెట్టబడిన జూలాజికల్ గార్డెన్ కొరకు 2 వ నెంబరు ప్రవేశ గోడను నిర్మించడం. గ్రూపు నెం. 2.	1,35,800/-	పీస్ వర్క్ నెం. 2-	3394/-	11 . 50	8 నెలలు
3	హైదరాబాదు మీర్ ఆలమ్ చెరువు వద్ద నిర్మించడానికి తలపెట్టబడిన జూలాజికల్ గార్డెనుకి 3 వ నెంబరు ప్రవేశ గోడపై సిమెంటు కాంక్రీట్ మరుతోసహా అలంకారప్రాయమైన ఇనుప కటకటాలను అమర్చడం. గ్రూపు నెం. 3.	1,19,000/-	పీస్ వర్క్ నెం. 2.	2997/-	11 . 00	10 నెలలు.
4.	హైదరాబాదు మీర్ ఆలమ్ చెరువు వద్ద నిర్మించడానికి తలపెట్టబడిన జూలాజికల్ గార్డెనుకి లోపల రోడ్డులు నిర్మించడం, కంకర వేయడం. గ్రూపు నెం. 4-	1,45,910/-	పీస్ వర్క్ నెం- 2-	3648/-	11 . 75	12 నెలలు.

1. టెండర్లు 13-11-59 తేదీ సాయంత్రం 3-30 గంటల వరకు స్వీకరింపబడి ఆదేరోజు సాయంత్రం 4 గంటలకు తెరవబడుతాయి-
2. రేట్ల పట్టిక, స్పెసిఫికేషనులు మొదలగు వాటితోసహా టెండరుఫారములు 3-11-59 వ తేదీ నుంచి 11-11-59 వ తేదీ (రెండు రోజులు కలుపుకొని) వరకు పనిరోజులలో ఆఫీసు వేళలలో ప్రతి 6 వ నెంబరు కాలములో పేర్కొనబడిన ఖరీదుకువిక్రయింపబడుతాయి- ఎట్టి పరిస్థితుల్లోను యీసొమ్ము వాపసు యివ్వబడదు-
3. తమ ఆదాయపుపన్ను, అమ్మకపు పన్ను క్లియరెన్సు సర్టిఫికెట్లుపొందినట్టి కంట్రాక్టర్లుమాత్రమే యీ పనికి టెండర్లు ఇచ్చుటకు అర్హులు-
4. ప్లేన్, రీఇన్‌ఫోర్స్‌మెంట్ కాంక్రీట్ కొరకు ఎం-డి-ఎస్-ఎస్-, ఇండియన్ స్టాండర్డుకోడ్ ఆఫ్ ప్ర

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిఠ్ పెండరు నోటీసు [పునః ప్రకటన]

ఖమ్మంజిల్లాలో బ్లాక్ టావింగ్ తల్లెడ జంక్షన్ నుండి యెల్లెందు భద్రాచలమురోడు మైళ్ళు 18 నుండి 28/2 వరకు సిలువేయబడిన పెండర్లు తి. 5-11-1959 నుం 2-00 వరకు సూపరింటెండింగ్ ఇంజనీయర్, వరంగల్ సర్కిల్, వరంగల్ వారి కార్యాలయమున తీసుకొనబడగలవు పెండర్ ఫారము వగైరాలు తి: 29-10-59 నుండి 2-11-1959 వరకు (సెలవు దినములు మినహా) సూపరింటెండింగ్ ఇంజనీయర్ వి. డబ్ల్యు డి వరంగల్ వారి కార్యాలయమునుండి పొందవచ్చును.

ఇందు నిమిత్తము చాలాను ద్వారా రూ: 18-28 N. P. (అమ్మకపు పన్నుతో సహా) ఈ క్రింద మదాహరించిన అకౌంటు హెడ్‌కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ (R & B) ఖమ్మంగారి పేరట కట్టవలయును డబ్బు యెట్టి పరిస్థితులందు వాపసు ఇవ్వబడదు.

Major Head: I. Remittances- Cash Remittances With In India.

Minor Head: III Other Remittances- P. W Remittances- Items adjustable By P. W. D.

పై పనికి గాను కట్టవలసిన ధరావతు రూ. 4385-00. ఇట్టి ధరావతును ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ P.W.D. R & B ఖమ్మంగారిపేరట ఈ క్రింది అకౌంట్ హెడ్‌కు జమకట్టి చాలాను పెండరువెంట పంపవలయును.

Major Head: P. Deposits and Advances
P. II Deposits not bearing interest
Minor Head: Civil & Criminal Court Deposits- E. M. Deposits.

పని పూర్తిచేయు కాలము 12 మాసములు. పదరు పెండరును అదే దినమున సా: 2-30 గంటలకు (హిందూ దేశకాలమానము ప్రకారము) తెరువబడును. ఈ క్రింది అధికారియే ఒక పెండరును లేక అన్ని పెండర్లను గాని కారణము సూచింపక యే నిరాకరించు అధికారము కలిగి యున్నారు.

పి. చందర్ రావు,
సూపరింటెండింగ్ ఇంజనీయరు P. W. D.
వరంగల్ సర్కిల్.

నేటిరాత్రి నేటిరాత్రి

సంఘమునుండి బహిష్కరించబడిన స్త్రీయొక్క ఉత్తమ పాంథిక గాథ ప్రేక్షకులచే ధియేటర్లు క్రిక్కిరిసి పోవుచున్నవి.

సుధాకర్ ఫిలిమ్స్

వచ్చిన కోడలు నచ్చింది

(తెలుగు)



తా: ఎన్. టి. రామారావు, సి. ఎస్. ఆర్., సూర్యకాంతం, రాజశ్రీ, జమున, రేలంగి, కన్నాంబ, బాల రీటా మరియు వర్మ.

దర్శకత్వం: యోగానంద్. పాటలు, సంభాషణలు: ఆత్రేయ. సంగీతం: సుసర్ల.

సాగర్ హైదరాబాద్. మినర్వా సికింద్రాబాద్.

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00 9-30 గం॥

మోహన్ టాకీస్ - నిజామాబాద్. పూర్ణాథియేటర్స్ - వైజాగ్.

తదుపరి మార్పు: మార్కండేయ-వరంగల్.

[Trupix] — ఫిల్మ్‌ఇండియా విడుదల.

విజయవంతమైన 4 వ సంయుక్త వారము

ముక్కోటి ఆంధ్రుల ఉత్తమ జానపద చిత్రము.

అందరి ప్రశంసలందుకొన్న చిత్రం

శ్రీ వెంకటరమణ ఫిలిమ్స్

బాలనాగమ్మ

(తెలుగు)

దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య.

తా: అంజలీదేవి, రాజసులోచన, సూర్యకళ, హేమలత, ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, రేలంగి, సి. ఎస్. ఆర్.

సంగీతం: టి. వి. రాజు. మాటలు & పాటలు: సముద్రాల (జూనియర్)

దీపక్ మహల్ హైదరాబాద్. రాజేశ్వర్ సికింద్రాబాద్.

ఆటలు ప్రతియాలు: 6-00, మరియు 9-30 గం॥

రాజరాజేశ్వరి వరంగల్.

[Nima] — శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ విడుదల.

వాణిజ్యవ్యాపారాలు

మెసర్స్ కల్వనూర్యనారాయణ కర్పంట్ అండ్ కమిషన్ ఏజంట్ ఉస్మాన్‌గంజ్ హైదరాబాద్ ఫోన్ నం. 4412

హైదరాబాద్, అక్టో 21
పల్లా లక్కంటి: 1959 రేట్లు

బొడ్డు బియ్యం	81-0-0 84-0-0
వెంకట్లు కొ॥	80-0-0 85-0-0
హాంకాంగ్ పా॥	74-0-0 77-0-0
కొత్త హాంకాంగ్	72-0-0 77-0-0
నూకలు	48-0-0 52-0-0
వరంగల్ పాం॥ పా॥	76-0-0 80-0-0
కందులు పెద్దవి కొ॥	60-0-0 64-0-0
కందులుచిన్నవి కొ॥	51-0-0 54-0-0
మినుములు	52-0-0 54-0-0
సెనగలు	45-0-0 48-0-0
బెల్లం	60-0-0 72-0-0
పెసర్లు కొ॥	58-0-0 58-0-0
తెల్లజొన్నలు	51-0-0 58-0-0
పచ్చజొన్నలు	88-0-0 89-0-0
మిరపకాయలు	280-0-0 300-0-0
పసుపు	115-0-0 180-0-0
ఉల్లిగడ్డ కొ॥	20-0-0 26-0-0
చింతపండు కొ॥	150-0-0 200-0-0
నల్ల వులవలు	29-0-0 80-0-0
తెల్ల నువ్వులు	95-0-0 104-0-0
బోధన్ చక్కెర	[సంచికి॥]
పెద్ద కందిపప్పు	85-0-0 90-0-0
చిన్నకందిపప్పు	70-0-0 80-0-0
సెనగపప్పు	55-0-0 58-0-0
పెసరపప్పు	72-0-0 77-0-0
మినుపపప్పు	72-0-0 76-0-0
అముదాలు	63-0-0 68-8-0
అంకపిండి	59-0-0 60-0-0
ఇలాయితాయ చి॥	45-0-0 50-0-0
యెర్రనువ్వులు	87-0-0 97-8-0
యెర్రబెల్లం	

12 రేట్ల మడుగు

అల్లం	8-0-0 9-0-0
యెల్లిగడ్డ	9-0-0 11-0-0
పల్కుమానె	17-0-0 17-1-0
అలుగడ్డలు	4-0-0 4-8-0

ఈ వ్రాతారము యీరోజ అయిన ధరలు వ్రాయించినాము- గిట్టిన పరుకులు పంపవచ్చును తెప్పించుకోవచ్చును

.....

భువనగిరి పంచాయత్ సమితికి కోఆప్టు సభ్యుల ఎన్నిక

భువనగిరి, అక్టో 21

భువనగిరి జిల్లా కాంగ్రెసు కమిటి వారు భువనగిరి పంచాయితి సమితికి కోఆప్టు సభ్యులను నియమించుటకు మంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షతన 18 వ తేదీన కాంగ్రెసు పార్టీ సమావేశము జరిపినారు- జిల్లా కాంగ్రెసు పెద్దలు మండల కాంగ్రెసు అధ్యక్షులు సమితి గ్రామ పంచాయితి అధ్యక్షులు సమావేశమునకు హాజరయ్యారు- సి- గ్రేడ్ బ్యాలెట్ ద్వారా కోఆప్టు సభ్యులను యెన్నుకోగా మంచాల మల్లయ్య, డి- ముత్తయ్య, ఆర్- పల్లి లా, కె- పవిత్రమ్మ, సి-లక్ష్మారెడ్డి, రాంకిషన్ రావు ఎన్నికైనారు-

మంత్రి శ్రీ సంజీవయ్య సభ్యులను ఉద్దేశిస్తూ యీ రోజు సమితికి ఆరుగురు సభ్యులను యెన్నుకొన్నామని యీ యెన్నికలలో విభేదాలు వున్నట్లు స్పష్టముగా అగుపడుచున్న పనీ మనము యీ విభేదాల మరిచిపోయి మైత్రిగా మెలగవలసి యున్నదనీ ఉద్బోధించారు- మన మాతృభూమిపై పవిత్రతల్లి ప్రేమ చూపువారి స్వభావమునకు వారికల్లి బొల్లిమాటలను నమ్మక, గ్రామపంచాయితీలద్వారా, రామరాజ్యము స్థాపించుకొనుటకు ప్రతికారకపోరుడు పాటుపడాలనీ ఇందుకు కాంగ్రెసు సంస్థను బలపరచాలనీ కోరారు-

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్క్, అక్టోబరు 21

ప్రారంభం	32-30
ముగింపు	32-33

నగర వార్తలు

విద్యార్థి సంఘాల సమావేశం

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆవరణలోని కళాశాలల ఆరు విద్యార్థి సంఘాల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం నిన్న సాయంత్రం యిక్కడ జరిగినప్పుడు సికింద్రాబాద్ నుండి ఉస్మానియా విశ్వవిద్యాలయానికి బస్లు మంజూరు చేయాలని విశ్వవిద్యాలయ అధికారుల్ని కోరుతూ ఒక తీర్మానం చేశారు. సైన్సు కళాశాల విద్యార్థిసంఘ వాయకుడు శ్రీ అహ్మద్ సర్వార్ వాయకత్వం వహించారు-

విద్యార్థుల యిబ్బందుల విషయమై వైస్ ఛాన్సలర్‌కు, యితర అధికారులకు మెమోరాండంను సమర్పించాలని ఆ సమావేశంలో నిర్ణయించబడింది.

కమ్యూనిటీ రేడియో సెట్లు

ఆంధ్రప్రాంతంలోని గ్రామసభలు కమ్యూనిటీ రేడియో సెట్లనివిషయంలో కాలాశ్రద్ధ తీసుకొంటున్నారని ఒకఅధికార ప్రతినిధి అన్నారు.

ఆంధ్ర గ్రామాలలో 5.000 కమ్యూనిటీ రేడియో సెట్లను నెలకొల్పి నిర్వహించాలనే పథకాన్ని ప్రభుత్వం ఆమోదించి ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో యిందుకొరకు రు. 18 54 లక్షల్ని చేస్తేనే సెట్లు ఖరీదు కు రు. 175ను గ్రామప్రజలు చెల్లించాలి. మిగిలిన దాన్ని కేంద్ర ప్రభుత్వం యిస్తుంది.

శ్రీ సత్యనారాయణస్వామి ముదిరాజ మహాసభ

శ్రీ సత్యనారాయణస్వామి ముదిరాజ మహాసభ విజయదశమి 27వ వార్షికోత్సవ సమ్మేళనము సందర్భముగా మౌలాలీహిల్ మార్కెటు సమీపమున మురళీధర్ బాగ్ దేవాలయములో సత్యనారాయణ వ్రతము జరిగింది. శ్రీ సి. వీరస్వామి ముదిరాజ అధ్యక్షతన జరిగినసభలో ప్రధాన కార్యదర్శి శ్రీ యం- సత్యనారాయణ వార్షిక నివేదిక చదివారు. శ్రీ బల్ వంత్‌రావుమహాశా ముదిరాజవర్గము చరిత్రపై ఉపన్యసించారు అధ్యక్షులు శామకలు వరదక్షిణలను అపుచెయ్యాలని ఐకమత్యము,విద్యతో జాగృతి పొందవలెనని కోరారు. శ్రీ శ్రీఎన్- ముత్తయ్య ధన్యవాదాలతో సమావేశం ముగిసింది-

"యువ కళా పరిషత్తు" స్థాపన

జంటనగరాల్లోని యువతీ యువకులైన కళాకారులు దాదాపు వంద మంది 18 వ తేదీన సమావేశమై "యువకళా పరిషత్తు" అను పేరున సంగీత, నాటక, సాహిత్య సంస్థను స్థాపించారు. ఈ పరిషత్తుకు ప్రధాన పోషకులుగా ఉండేందుకు మంత్రి శ్రీ డి. సంజీవయ్య అంగీకరించారు. అధ్యక్షులుగా శ్రీ సి- వా రా యణ రెడ్డి [నిజాం కళాశాల లెక్చరర్] ఎన్నికయ్యారు. పరిషత్తు ఇతర కార్యకర్తలు వీరు:

ఉపాధ్యక్షులు: వెలుదుట్ల వరసింహారావు, మాడపాటి లీలాకుమారి, ప్రధాన కార్యదర్శి. కొండపల్లిసుధాకరరావు, కార్యదర్శులు: కోమ్మినేని అమరయ్య,కుమారి వాయని కోటేశ్వరి, కార్యవర్గ సభ్యులు: పదింపల్లి జగన్నాధరావు, కుమారి చక్రపాణి (పాయంకళాశాల), శ్రీ నివాసరెడ్డి (సైఫాబాదు కళాశాల), టి. మల్కారావు [నిజాంకళాశాల]. కె. విశ్వనాథం [సెంట్రియేట్) నాటక కార్యదర్శులు: ఎన్ పిహెచ్- నారాయణరావు, ఎం ప్రభాకర రెడ్డి, సాహిత్య కార్యదర్శులు: కె. బాపురెడ్డి, టి. మురళీధరరావు, సంగీత కార్యదర్శులు: బిట్రాగారి, డి.శాంతిబాబు, వస్త్రాలంకార కార్యదర్శి బలవంతరెడ్డి, ప్రచార కార్యదర్శి: వి. వీరయ్య.

సి-వై-ఎం- సాయంత్రి పాఠశాల

చిన్నతనంలో పాఠశాలలకువెళ్ళి చదువుల్ని కొనసాగించడానికి వీలు లేక చదువు మానివేసినవారి సౌకర్యార్థం ఇప్పుడు నగరంలోనుండి మిడిల్, హైస్కూలు సెక్షన్లు ప్రారంభించబడుతున్నాయి వాటిలో చేరగోరువారు 25వ తేదీలోగా యీ దిగువ వారివద్ద పేర్లు నమోదుచేయించుకోవాలి:

రెవరెండ్ జె వడకల్, సెయింటు మేరీస్ హైస్కూలు, సికింద్రాబాద్ (ఉదయం 7 నుండి 10 లోగా); ఎం. జి- రామచందర్, చీఫ్ కన్వీనర్, సాంఘిక విద్యాకేంద్రం 4043 బండి మెట్, సికింద్రాబాద్ (రాత్రి 8నుండి 9); ఎన్. నారాయణరావు, కన్వీనర్ సికింద్రాబాద్ సాంఘిక విద్యాకేంద్రం కింగ్స్‌వే (సాయంత్రం 6 నుండి 8).

సిజాంకాలేజి గణిత విద్యార్థి సంఘం

నిజాంకాలేజి గణితశాస్త్ర విద్యార్థి సంఘం ప్రారంభోపన్యాసమిస్తూ యానివర్సిటి సైన్సుకాలేజి ప్రిన్సిపాల్ శ్రీ రావాడ సత్యనారాయణ సైన్స్‌ప్రగతిలో గణితశాస్త్ర ప్రాధాన్యాన్ని దైనందిన జీవితంపై సైన్స్ ప్రభావాన్ని వివరించారు. గణిత శాస్త్ర ఎం.ఎ. విద్యార్థి సంఘాధ్యక్షుడు శ్రీ గోపాలకృష్ణ స్వాగతోపన్యాసమిచ్చారు. ప్రొఫెసర్ రావాడ సత్యనారాయణ గణితశాస్త్ర మూలాన్ని గురించి దాని అభివృద్ధిని గురించి శ్రీనివాస రామానుజంవంటి గణిత ప్రజ్ఞానిధుల్ని గురించి ప్రసంగించారు. ఈ వాడు గణితశాస్త్రం లేనిదే భౌతిక శాస్త్రం లేదన్నారు. కార్యదర్శి శ్రీ ఎస్- ఎస్- ప్రకాశం ధన్యవాదాలర్పించారు-

గూడ్సుతో ప్యాసింజర్ ఢీకొనగా ముగ్గురి మృతి

అలహాబాదువద్ద దుర్ఘటన

అలహాబాద్, అక్టో 21

నిన్న రాత్రి ఆగ్రా అలహాబాద్ ప్యాసింజర్ బండి బిడన్‌పూర్ స్టేషన్‌వద్ద ఒక గూడ్సు బండితో ఢీకొనగా ముగ్గురు చనిపోవడం 26 గురు గాయపడటం జరిగింది.

గాయపడిన వారిలో 16 గురి పరిస్థితి ప్రమాదకరంగాఉంది. చనిపోయిన వారిలో ఒక స్త్రీ కూడఉంది ఒక మొదటి తరగతి రెండు మూడో తరగతి లోగీలు వాళవమైనవి.

గూడ్సుబండి నిలబడి ఉండగా ప్యాసింజర్ బండి రావడంతో యీ సంఘటన జరిగింది వెంటనే రిలీఫ్ రైలు, వైద్యశకటంవచ్చి గాయపడిన వారికి సహాయం చేసినవి- ——

బర్మానుండి విత్తనాలకు బంగాళా దుంపలు

న్యూఢిల్లీ, అక్టో 21

విత్తనాలకువయోగించే బంగాళాదుంపలను పరిమిత మొత్తాలలోరూపాయి చెల్లింపు పథకంక్రింద 1959అక్టోబరు-1960 మార్చి అర్థసంవత్సర కాలములో బర్మామంచి దిగుమతి చేసుకునేందుకు అనుమతించాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది- ప్రభుత్వ వ్యాపార సంస్థద్వారా యీ దిగుమతులు సాగుతాయి- 1956-57 తో ఆఖరైన ఆర్థిక సంవత్సరాలలో యే ఒక్క సంవత్సరపు దిగుమతులను బట్టి, ఎవరెవరికి ఎంతెంత మొత్తం వరుకు దిగుమతి చేసుకునేందుకు అనుమతివ్వాలో నిర్ణయిస్తారు.

మద్రాసు, కలకత్తాలలోని ఎగుమతి, దిగుమతుల శాఖజాయింటు చీఫ్ కంట్రోలర్లకు యిందుకు దరఖాస్తులు పంపుకోడానికి గడువు అక్టోబరు 31.

తాలూకా లంబాడి కాలనీ ప్రారంభోత్సవము

దేవరకొండ, అక్టో 21

శ్రీ జి.యస్. రెడ్డి అధ్యక్షతన మంత్రి శ్రీ సంజీవయ్య శేరిపల్లి గ్రామ లంబాడి కాలనీ ప్రారంభోత్సవము 18 వ తేదీన జరిపించిరి. సుమారు అయిదు వందల మంది లంబాడీలు పాల్గొన్నారు. సభలో శ్రీ కొండలరావు శ్రీ గోపాలరెడ్డి [తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు]. శ్రీ జి-యస్ రెడ్డి కూడా ఉపన్యాసములు యిచ్చిరి. ప్రభుత్వము వైపు నుండి 40 వేల ఖర్చుతో లంబాడీలకు యిండ్లు కట్టించిరి. పశువులు, విత్తనాలు, యితర వ్యవసాయ పనిముట్లు ప్రభుత్వము వారు కొనియిచ్చిరి .....

రాష్ట్రవార్తలు

విజయవాడ

ఆర్.టి.సి. ఉద్యోగుల సంఘ (కృష్ణా డివిజన్) సర్వసభ్య సమావేశం విజయవాడలో జరిగింది- విజయవాడ, మచిలీపట్నం, గుడివాడ,ఏలూరులకుచెందిన ప్రతినిధులుహాజరైనారు.

ముందుగా సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ ఎన్ పూర్ణచంద్రరావు 1959సెప్టెంబరు10వతేదీనుకొన్నఒప్పందంలోని యిబ్బందుల్ని వివరించారు.

అధ్యక్షుడుగా డా॥ కె. మధుసూదనరావు ఎన్నుకోబడినారు. ఆర్.టి.సి.ఉద్యోగులంతాతమయిబ్బందులుతీరడానికిగామఐక్యంగాఉండాలన్నారు-

విజయవాడ, మచిలీపట్నం, గుడివాడ, ఏలూరులలో కార్మికుల సమస్యల పరిష్కారానికి డిపో కమిటీలు వేలకొల్పబడినవి.

కల్వకుర్తి

ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల కమిషన్ జోనల్ డైరక్టర్ [కాకినాడ] కల్వకుర్తిలో గ్రామోద్యోగ సంఘ పబ్బుయూనిట్ భవనానికి ప్రారంభోత్సవం చేశారు- పబ్బుపరిశ్రమ సెక్షన్‌కు జిల్లా కలక్టర్ శ్రీ వి- వెంకటరత్నంప్రారంభోత్సవముచేశారు

సంగారెడ్డి

మెదక్ జిల్లా పటంచెరువు బ్లాక్ అడ్‌హాక్ పంచాయితీ సమితి ఆఖరి సమావేశం అక్టోబర్ 18 వ పంగారెడ్డిలో జరిగింది- సమితి అధ్యక్షుడు శ్రీ రామ చంద్రారెడ్డిఅధ్యక్షతనహాజరుచారు- కొత్తబావులతవ్వకానికిసమితి రు. 10.000ను మంజూరి చేసింది.

భారతదేశంలో కుష్ఠు వ్యాధి నిర్మూలన కృషి

న్యూఢిల్లీ, అక్టో 21

భారతదేశంలో కుష్ఠు వ్యాధి నివారణకు కృషి సాగిస్తున్న అతి ప్రాచీన సంస్థ మిషన్ టు లెపర్స్ అన్న దీ. సంస్థ 1875 లో వెలకొల్పబడింది- 1958 వ సంవత్సరంలో ఆ సంస్థ ఆధ్వర్యం క్రింద చికిత్సా కేంద్రాలలో 30.000 మంది రోగులు బయటవుండి చికిత్స పొందారు.

1936 వ సంవత్సరంలో ఇద్దరు వైద్యులు, కీ. శే. సరోజినీనాయుడు కుమారుడైన డాక్టర్ యస్- ఎం. జయసూర్య, డాక్టర్ ఇ. పి-క్రిస్టియన్ స్వయం పోషక సిద్ధాంతంపై ఒక సంస్థను నెలకొల్పారు- ఆంధ్ర ప్రదేశ్‌లోని మెదక్ జిల్లాలోని జహీరాబాద్‌లో వారిద్దరూ కుష్ఠు వ్యాధి పరిశోధన చికిత్సా కేంద్రాన్ని 1939లో నెలకొల్పారు- 1958 లో ఆ చికిత్సా కేంద్రంలో 425 మంది రోగులకు చికిత్స చేశారు- ఇటీవలే మరో రెండు సంస్థలు యీ రంగంలో అడుగు పెట్టాయి- హింద్ కుష్ఠు నివారణ సంస్థ ఒకటి- గాంధీ స్మారకనిధి శాలూకు గాంధి స్మారక కుష్ఠు నివారణ సంస్థ రెండవది-

తొలి పంచవర్ష ప్రణాళికాకాలంలో కేంద్ర ప్రభుత్వం మద్రాసుకుచేరువలోని చెంగల్పట్టులో కేంద్ర కుష్ఠు వ్యాధి పరిశోధనా, శోధనా సంస్థనూ నెలకొల్పారు- జాతీయ కుష్ఠు వ్యాధి కంట్రోలు పథకాన్ని అమలు జరిపారు- జాతీయ కుష్ఠు వ్యాధి కంట్రోలు పథకంక్రింద సహాయక కేంద్రాలు, చికిత్సా పరిశోధనా కేంద్రాలూ పనిచేస్తున్నాయి- సహాయక కేంద్రాలు ఒక్కొక్క కేంద్రం ఆధ్వర్యంలో క్రింద గల ప్రాంతంలో 50.000నుండి60.000 జనాభాలో కుష్ఠు వ్యాధి ఎంతమందికి వున్నదీ పరీక్షించి వల్నేరుల సహాయంతో పెద్ద ఎత్తున చికిత్సలు చేయడానికి సర్వే జరుపుతారు- చికిత్సా పరిశోధన కేంద్రాలు అంటు వ్యాధుల పరిశీలనలూ, చికిత్సా ఫలితాలను సర్వే చేస్తాయి-

తొలి పంచవర్ష ప్రణాళికాకాలంలో అక్షరుట 4 చికిత్సా పరిశీలన కేంద్రాలూ, 29 సహాయక కేంద్రాలూ నెలకొల్పారు- ద్వితీయ ప్రణాళికాకాలంలో మరో 100 సహాయక కేంద్రాలను నెలకొల్ప తలపెట్టారు-వాటిలో39 కేంద్రాలు 1958 డిసెంబర్ నాటికి పర్యవసాయి-

కుష్ఠు వ్యాధి కంట్రోలు పథకం క్రింద 1958 డిసెంబర్ వరకూ 53.00.470 మంది వ్యక్తులను గురించి సర్వే జరిగింది- ఆ దేశాలంలో 34 98.445 మందిని పరీక్షించి మొత్తం 53 637 మంది కుష్ఠు రోగులున్నట్లు తేల్చారు- చికిత్స చేయడానికి 64 586 మంది పేర్లను నమోదుచేసుకోగా 45.935 మంది చికిత్సలకు వచ్చారు- ——

లేఖావళి

విద్యార్థుల రేడియో కార్యక్రమాలు

ఆర్యా!

జరుగుతున్న వ్యవహారాలు అని హైదరాబాద్ రేడియోలో ఆగస్టు రెండవవారం పాఠశాలా కార్యక్రమంలో ప్రసారమైన విషయాన్ని విమర్శిస్తూ యీక్రింది మాట లురప్యాకు అవమానకరంగాయున్నా యని ఒకలోత ఒకదిన పత్రికలో వ్రాశారు- గోమిలో(రష్యా విదేశాంగ మంత్రి) "తూర్పు జర్మనీ వళ్ళిమ జర్మనీ ప్రతి విధులు తెనీ మంతనాలలో పాల్గొనవలెనని పేచీ లేవదీశారు-" ఈ వాక్యములో పేచీ అనేమాట ఉపయోగానికి అత్యంతరం తెలిపారు- పేచీ అనే మాటలో అవమానం ఏమీలేదు- ఐదైనా ఒక విషయం కావాలని గట్టిగా అడిగితే పేచీపెట్టాడని అంటాం- అందులో అవమానించడం ఏమిటో అర్థం కావడంలేదు-

గోమిలోనుగూర్చి 'నియంత' అని ఉపయోగించిన మాటకు అత్యంతరం తెలిపినట్టు జ్ఞాపకం- "నియంత"అంటే డిక్టేటర్ అని కాదు. నడుపువాడు అనే అర్థంలో ఉపయోగించి యుండవచ్చు. అందులో ఒక దేశాన్ని అవమానించే విషయం ఏమీలేదు.

ఈమాటలను అవక,తవక వాతలవడం సముచితంగా లేదు-

ఈ "జరుగుతున్న వ్యవహారాలు" అనే శీర్షికక్రింద ప్రసారమవుతూన్న ఎ.ఐ.ఆర్. కార్యక్రమాలు విద్యార్థులకు ప్రపంచ జ్ఞానం కలుగజేసేవేకాని ఏవైనా ఒక దేశంపై దుష్ప్రచారం చేసే ఉద్దేశం కలవి కావు. ఇట్లు

సి. హెచ్. ప్రసాద్

హైదరాబాద్, 21-10-59

నిర్బంధ ప్రాథమిక విద్యా నమూనాశాసనం ఆమోదం

భారతీయ ప్రాథమిక విద్య కౌన్సిల్ సమావేశం నిర్ణయాలు

న్యూఢిల్లీ, అక్టో 21

తృతీయ ప్రణాళికాంతానికి ఆరు నుండి పదకొండు సంవత్సరాలలోపు వయస్సుగల బాలబాలికలకు నిర్బంధ ప్రాథమిక విద్య అందజేసేందుకు ఉద్దేశించిన ఒక నమూనాశాసనము ముసాయిదాను నిన్న ఇక్కడముగిసిన ప్రాథమిక విద్యా భారతీయ కౌన్సిల్ సమావేశంలో ఆమోదించారు.

రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దిష్టప్రాంతాలలో నిర్ణీతమైన పాఠశాలలకు పిల్లలు తప్పకుండా హాజరుకావాలని ఉత్తర్వు చేయాలనీ, పాఠశాలలకుపిల్లల్నిపంపని తలిదండ్రులకు జరిమానాలు శిక్షలు విధించాలనీ ఈ నమూనా శాసనంలో ఉంది-

అన్ని ప్రాథమిక పాఠశాలలను బేసిక్ పాఠశాలలమాదిరిగా తయారు చేయాలనీ అలహాబాద్ సమావేశంలో ఈ యేడాది ఎలిమెంటరీ పాఠశాలల పునర్నిర్మాణ గోష్ఠిలో సూచించబడిన రీతిగా కనీస పునర్నిర్మాణ పథకం అమలు జరగాలనీ కూడా కౌన్సిల్ కోరింది.

బేసిక్ స్కూళ్ళు, ట్రేనింగ్ స్కూళ్లలో విద్యార్థులు తయారుచేసే చేతి వస్తువుల అమ్మకంవలన వచ్చినడబ్బును మధ్యాహ్నపు భోజన సౌకర్యాలకు, యూనిఫారం అలవెన్సులకు యితర విధాల పిల్లలకు టీచర్లకు సౌకర్యాలకు వినియోగించాలని కోరబడింది-

1965-66 వాటికి నిర్బంధ విద్యా పథకం కచ్చితంగా అమలులోకి రావడానికై తృతీయప్రణాళికలోస్థాపించదలిచిన ప్రాథమిక పాఠశాలలన్నీ ప్రణాళిక మొదటి యేడాదిలోనే స్థాపించాలన్న నమూనాటి దృక్పథాన్ని కౌన్సిల్ పురస్కరించినది. 6-11 వయోవర్గంలోనిపిల్లలకు చెప్పేచదువును "ప్రాథమికవిద్య" గా పేర్కొనాలని కోరారు- [ఇదేస్థాయి విద్యకు మద్రాసురాష్ట్రంలో ఎలిమెంటరీ విద్యఅనీ, బొంబాయిరాష్ట్రంలో లోయర్ ప్రయిమరీ విద్య అనీ అంటున్నారు.]

సిలోన్‌లో ఐపత్కర పరిస్థితి ఉత్తర్వు మరోనెల పొడిగింపు

కొలంబో, అక్టోబరు 21

సిలోన్ ప్రభుత్వం బండారునాయకే హత్య తదుపరి జారీచేసిన అపత్కర పరిస్థితి ఉత్తర్వు మరోనెలరోజులుపొడిగిస్తూ నేడు విడ్లయింపబడింది. పెప్పైరుపై25 న ఈ ఉత్తర్వు జారీఅయింది. మామూలుగా అయితే అక్టోబరు24న అంతం కావాలి-

సిలోన్‌లో శాంతి భద్రతలసమస్య మాత్రమే కాక స్టాట్యూటరీబుక్‌లో మరణశిక్షను తిరిగి చేర్చడానికి తీసుకొన్న నిర్ణయము అమలుజరపడానికి కూడఈఉత్తర్వు పొడిగింపు అవసరమని భావించ బడుతున్నదట-

సిలోన్ పార్లమెంటు 27 న సమావేశమౌతుంది-

మంత్రులకు రివాల్వర్లు

సిలోన్ మాజీ ప్రధాని బండారునాయకే హత్య నిమ్మట మంత్రులు ఇండ్లవద్ద కాపలాదారుల్ని ఉంచడమే కాక పర్సనల్ గార్డుల్ని నియమించడమే కాక సొంత రక్షణకోసం కనీసం నలుగురు మంత్రులైనా రివాల్వర్లు లైసెన్సులు పొందారని "ది సిలోన్ అబ్జర్వర్" పత్రిక వ్రాసింది-

దీపావళి పండుగకు

సరసమైన ఆకర్షణీయ నూతన డిజైనుల కొత్తస్టాకు కొనండి;

సర్సిల్క్ దుస్తులు

తమ అభిరుచులకు తగిన అందమైన దుస్తులు.

రుంగ్టా & కంపెనీ

పత్తర్ గట్టి హైదరాబాద్ ఫోన్: 5560 | మహాత్మాగాంధీరోడ్ సికింద్రాబాద్ ఫోన్: 74291

(A. A)

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్

చారుక్షపాలోని కార్పొరేషన్ హాలులో 29 అక్టోబర్ గురువారం సాయంత్రం 4 గంటలకు హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ వారి సమావేశం ఈ దిగువ అంశాల పరిశీలనకై జరుగుతుంది

1. గత సభాంశముల ధృవీకరణ.
2. ప్రశ్నలు:
3. ప్రత్యేక కమిటి నియామకాన్నిగూర్చి మున్సిపల్ కార్యదర్శి నోట్ మరియు స్పెషల్ కమిటీల సభ్యుల ఎన్నిక.
4. జాయింట్ అక్కౌంటు కమిటీ సభ్యుల ఎన్నిక గూర్చి మున్సిపల్ సెక్రెటరీ నోట్ -
5 కార్పొరేషన్ కౌన్సిలర్ షిప్‌నుండి శ్రీ మఖ్దూల్ అహ్మద్‌జాకెట్ శ్రీ వయ్యద్ అహ్మదుల్లా ఖాదరీల రాజీనామా-
6. సిటీ ఇంప్రూవ్‌మెంట్ స్కీము సందర్భంగా రాయకారవర్గ సభ్యుల ఎన్నికలో మున్సిపల్ సెక్రెటరీ మెమోరాండం-
7. గ్రీవెన్సెస్ కమిటీ ఏర్పాటు గూర్చి మున్సిపల్ సెక్రెటరీ మెమోరాండం-
8- అక్కౌంటు రీఫండ్ బైలాస్ గూర్చి లా కమిటీ తీర్మానం-
9- కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ, ఇతర స్పెషల్ కమిటీల కార్యకలాపముల గూర్చి బైలాస్‌కు సంబంధించిన లా కమిటీతీర్మానం-
10- పరతి ఏర్పాటుగల విద్యాసంస్థ ఏర్పాటుకై మెహకాల్ బాగ్‌లోని మున్సిపల్ కుష్ఠురోగుల గృహాల్ని మార్చే విషయం పాల్ కమిటి తీర్మానం-
11- 1960 సంవత్సరానికి ఎ- బి- సి- డి- అధ్యయిజరుల్రోడ్డుకయి ఇద్దరు మున్సిపల్ కౌన్సిలర్ల నామినేషన్‌కై మున్సిపల్ కమీషనర్ మెమోరాండం-
12- మున్సిపల్ కుష్ఠు రోగుల గృహపు ఏర్పాట్ల గూర్చి మున్సిపల్ కార్యదర్శి మెమోరాండం-
13- సివిల్ సప్లయీస్ నియమం-రాష్ట్రప్రభుత్వం కొనుగోలు-అక్కౌంటు సేవర్ గూర్చి అక్కౌంటు జాయింటు కమిటి తీర్మానం-
14- ఇందిరా సేవా పథకం తెప్పించుకొనే సామానుపై అక్కౌంటు మినహాయింపుగూర్చి అక్కౌంటు జాయింటు కమిటి తీర్మానం-
15- అక్కౌంటు చెల్లింపు గూర్చి మెహర్ దేవానీ ట్రాన్స్‌పోర్టు కంపెనీ సామాను ఒప్పుగూర్చి అక్కౌంటు జాయింటు కమిటి తీర్మానం-
16- హైదరాబాద్ నగరంలో బహిరంగ కార్యక్రమాలకై అనువైన ప్రదేశంలో స్థలాన్ని చూపించుటగూర్చి మున్సిపల్ శ్రీ దేవ్‌రాజ్ ప్రతిపాదన-
17- ఆహార ధాన్యాల ధరల నిర్ణయాన్నిగూర్చి కౌన్సిలర్ శ్రీ వయ్యద్ అహ్మద్ ప్రతిపాదన-
18- ఈమధ్య కురిసినవర్షాలవల్ల కూలిపోయిన ఇండ్ల అస్థిపన్ను వసూలును వాయిదా వేయాలన్న వయ్యద్ అహ్మద్ కౌన్సిలర్ ప్రతిపాదన-
19- కుంట యాదగార్ హుసేన్‌లో మురికివ